teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక


## రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్

దసరా, దీపావళి పండుగలకు ప్రత్యేక రైళ్లు

సేవలను నవంబర్ నెలాఖరు వరకు పొడిగిస్తూ నిర్ణయం

నవంబర్ 24 వరకు అందుబాటులో వారంతపు ప్రత్యేక రైళ్లు



02


ములుగు | సంపుటి : 04 | సంచిక : 88 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 4 సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ౹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.




## 10 హామీల్లో 8 నెరవేర్చినా..

ప్రజలు విశ్వాసం చూపలేదు

సింగరేణి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడం ఆశ్చర్యకరం

కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

.. వివరాలు 2లో



## కవిత కొత్తగా చెప్పిందేమి లేదు

మేము చెబుతున్న విషయాలనే ఆమె చెప్పారు

బీజేపీ ఎంపీ రఘునందన్ రావు

.. వివరాలు 2లో



# రాష్ట్రానికి అల్పపీడనం ప్రభావం

## రాగల నాలుగు రోజులు వర్షాలే

ఉత్తర ఒడిశా తీరంలో అల్పపీడనం కేంద్రీకృతం హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



తెలంగాణలో రాగల నాలుగు రోజులు వర్షాలుంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని ఉత్తర ఒడిశా తీరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి, ఎత్తుకు వెళ్లే కొద్దీ నైరుతి దిశగా వంగి ఉందని పేర్కొన్నారు.

02

## మార్చి నాటికి నక్సలైట్లను నిర్మూలించి తీరుతాం

నక్సలైట్ల విషయంలో మా లైన్ వెరీ క్లియర్

కేంద్రమంత్రి బండి సంజయ్ వాఖ్యలు



హైదరాబాద్, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): నక్సలైట్ల విషయంలో తమ లైన్ వెరీ క్లియర్ అని, వచ్చే మార్చి నాటికి నిర్మూలించి తీరుతామని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. నక్సలైట్లు

మిగతా 2 లో

## కవిత ఎపిసోడ్ రాజకీయ కుటుంబ డ్రామా


కేసీఆర్ కుటుంబ సమస్య పరిష్కరించుకోలేని స్థితిలో ఉన్నాడా?

కవిత వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి సీతక్క

టాపిక్ డైవర్ట్ చేసే ప్రయత్నమే అంటూ విమర్శించిన సీతక్క



02




02

## తెలంగాణలో పెరిగిన భూగర్భ జలాలు

ఆగస్టులో 574 మి.మిలకు గాను 721 మి.మీగా నమోదు

సాధారణ వర్ష పాతం కంటే 26% ఎక్కువగా నమోదు

వర్షాల నేపథ్యంలో పెరిగినట్లు అధికారులు వెల్లడి

## బీఆర్ఎస్ సభ్యత్వానికి కవిత రాజీనామా



హరీష్‌రావు, సంతోష్‌రావుపై సంచలన ఆరోపణలు

కేటీఆర్, కెసిఆర్ లపై కూడా కుట్ర జరగొచ్చు

వారి నుంచి పార్టీని కాపాడాలని కేసీఆర్, కేటీఆర్‌కు విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి కేసీఆర్ కుమార్తె కవిత రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు, సంతోష్ రావుపై సంచలన ఆరోపణలు చేశారు. ఇదే సమయంలో వారి నుంచి పార్టీని కాపాడాలని కేసీఆర్, కేటీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ ఆరోగ్యం కాపాడాలని ఆవేదనతో చెప్పుకొచ్చారు. హైదరాబాద్ లోని తెలంగాణ

మిగతా 2 లో



## ఓడించి ఇంట్లో కూర్చోబెట్టినా మార్పు రావడం లేదు

కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

బీఆర్ఎస్ పాలనలో సొంతింటి కల నెరవేరలేదని విమర్శ

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీ, మాజీ సీఎం కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలోని చంద్రుగొండలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి

మిగతా 2 లో



## ప్రారంభమైన జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం

చర్యలు, సంస్కరణలపై చర్చించే అవకాశం

175 వస్తువులపై 10 శాతం తగ్గింపు యోచనలో ప్రభుత్వం

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): కేంద్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) కౌన్సిల్ 56వ సమావేశం బుధవారం ప్రారంభమైంది. జీఎస్టీ శ్లాబులో భారీ మార్పులు, సరళీకరణ చర్యలు, సంస్కరణలపై ఈ రెండు రోజుల

మిగతా 2 లో

## కవితకు కేఏ పాల్ ఆహ్వానం

తమ పార్టీలో చేరాలని కోరిన ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు

జుబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోరాడుదామని పిలుపు

ఈ మేరకు తాజాగా ఆయన ఓ వీడియో రిలీజ్



.. వివరాలు 2లో




## మరోసారి భూముల వేలానికి సిద్ధమైన సర్కార్

18.67 ఎకరాలను వేలం వేయనున్న ప్రభుత్వం

ఎకరా రూ.101 కోట్లకు విక్రయించనున్నట్లు సమాచారం

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరోసారి భూముల వేలానికి సిద్ధమైంది. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గ్‌లోని ప్రభుత్వ భూములను అమ్మేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ రెడీ అయింది. రాయదుర్గ్‌లోని సర్వే నంబర్

మిగతా 2 లో

## వినాయక నిమజ్జనానికి భద్రతా ఏర్పాట్లు

పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్

నిమజ్జన రూట్ మ్యాప్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలన



హైదరాబాద్, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): ఈ నెల 6న నిర్వహించే వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన

మిగతా 6 లో

# రాష్ట్రానికి అల్పపీడనం ప్రభావం



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాగల నాలుగు రోజులు వర్షాలుంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని ఉత్తర ఒడిశా తీరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి, ఎత్తుకు వెళ్లే కొద్దీ నైరుతి దిశగా వంగి ఉందని పేర్కొన్నారు. రాబోయే 24గంటల్లో ఉత్తర ఒడిశాను ఆనుకొని జార్ఖండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయువ దిశగా ప్రయాణించే అవకాశం ఉందని తెలిపింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశాలున్నాయని వివరించింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.

## తెలంగాణలో పెరిగిన భూగర్భ జలాలు

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో భూగర్భ జలాలు పెరిగాయి. గత సంవత్సరం కంటే ఈ ఏడాది భూగర్భజలాలు పెరిగినట్లు అధికారులు ప్రకటించారు. ఈ నెల ఏడాది మే నెలలో భూగర్భజలాలు రాష్ట్రవ్యాప్తంగా అధికంగా నమోదు అయినట్లు తెలిపారు. కొంతకాలంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్న నేపథ్యంలో భూగర్భజలాలు పెరిగినట్లు చెప్పారు. ఆగస్టు నెలలో 574 మి.మిలకు గాను 721 మి.మిగా నమోదు అయినట్లు పేర్కొన్నారు. ఇది సాధారణ వర్ష పాతం కంటే 26% ఎక్కువగా నమోదు అయిందన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

## ఓడించి ఇంట్లో కూర్చోబెట్టినా మార్పు రావడంలేదు

మొదటి పేజీ తరువాయి



పాల్గొని మాట్లాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమం ఖమ్మం జిల్లా పాల్వంచ నుంచే మొదలైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కాంగ్రెస్‌ను ఎప్పుడూ ఆదరించారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదల సొంతింటి కల నెరవేరలేదని విమర్శించారు. అందుకే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు పక్కా ఇళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం. ఎక్కడా చిన్న అవకతవలకు తావు లేకుండా చూస్తున్నామని అన్నారు. నిజమైన లబ్ధిదారులు అందరికీ న్యాయం చేస్తున్నామని చెప్పారు. ధరణి పోర్టల్ లాంటి కొరివి దయ్యాన్ని పారదోలడానికే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రెవెన్యూ శాఖ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం బాధ్యతలకు కూడా ఆయనకే ఇచ్చామని తెలిపారు. సమర్థుడు కాబట్టే పొంగులేటికి ఇన్ని కీలకమైన శాఖలు అప్పగించామని చెప్పారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. తెలంగాణలో హనుమాన్ గుడి లేని గ్రామం అయినా ఉండొచ్చు కానీ ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామం లేదని చెప్పారు. అయినా కూడా కాంగ్రెస్‌పై విమర్శలు చేయడమే పనిగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోబెట్టినా వారిలో మార్పు రావడం లేదని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ వారికి ప్రజలు బుద్ధి చెబుతారని బీఆర్ఎస్ నేతలు సిద్ధంగా ఉండాలని సూచించారు. అలా కాకుండా బీఆర్ఎస్ నేతలు ఊహించినట్లుగా స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అధిక సీట్లు వస్తే తానే స్వయంగా కేసీఆర్‌కు స్వయంగా సారీ చెబుతానని కీలక ప్రకటన చేశారు. దమ్ముంటే స్థానిక ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలిచి చూపించాలని సవాల్ చేశారు.

## కవితకు కేఏ పాల్ ఆహ్వానం

హైదరాబాద్, ఆగష్టు 03 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కల్వకుంట్ల కవిత భవిష్యత్ కార్యాచరణపై సర్వత్రా చర్చ జరుగుతున్న వేళ కవిత తమ పార్టీలో చేరాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆహ్వానించారు. కవిత ప్రజాశాంతి పార్టీలో చేరి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ మేరకు తాజాగా ఆయన ఓ వీడియోను రిలీజ్ చేశారు. తాను బీసీల తరఫున పోరాటం చేస్తున్నానని కవిత చెబుతున్నారని, కవిత చెబుతున్న మాటలు నిజమే అయితే ప్రస్తుతం బీసీల పక్షాన ఉన్న ఏకైక పార్టీ ప్రాజాశాంతిలో చేరాలన్నారు. కవిత ప్రజాశాంతి పార్టీతో చేతులు కలిపి తాను బీజేపీ వదిలి బాణం కాదని నిరూపించుకోవాలన్నారు. బీజేపీ ఆర్ఎస్ఎస్, బ్రాహ్మణుల పార్టీ అని, కాంగ్రెస్ రెడ్ల పార్టీ అనే ప్రచారం ఉంది. కానీ ఒక దొరసాని నిన్ను ప్రజలు నమ్మాలన్నా మీపై ప్రజలకు ఆత్మవిశ్వాసం పెరగాలన్నా గద్దర్ చేరిన ప్రజాశాంతి పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు.

## రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. దసరా, దీపావళి పండుగల రద్దీని దృష్టిలో పెట్టుకుని పలు ప్రత్యేక రైళ్ల సేవలను నవంబర్ నెలాఖరు వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. తిరుపతి-షిర్డీ, నరసాపురం-తరువణ్ణామలై లాంటి మార్గాలలో వారంతపు ప్రత్యేక రైళ్లు నవంబర్ 24 వరకు అందుబాటులో ఉంటాయని ప్రకటించింది. అంతే కాకాకుండా హైదరాబాద్-కన్యాకుమారి, కాచిగూడ-మధురై, హైదరాబాద్-కొల్లాం రైళ్లను కూడా పొడిగించింది. ఇదిలా ఉంటే పండుగల సమయాల్లో సరిపోయే అన్ని బస్సులు, రైళ్లు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతుంటారు. స్కూళ్లకు, ఆఫీసులకు సెలవులు ఉండటంతో ఇతర ప్రాంతాల్లో నివసించేవాళ్లంతా సొంతూరికి పయనం అవుతారు. రైల్వేశాఖ తీసుకున్న నిర్ణయంతో ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి.

## ప్రారంభమైన జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం

మొదటి పేజీ తరువాయి

సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. కాబట్టి ఏ వస్తువు చౌక అవుతుంది. ఏది మరింత ప్రియం అవుతుందన్నది ఈ రెండు రోజుల సమావేశంలో తేలుతుంది.

### మధ్యతరగతి మేలు కోసం

హిందుస్థాన్ టైమ్స్ నివేదిక ప్రకారం, సుమారు 175 వస్తువులపై జీఎస్టీని కనీసం 10 శాతం తగ్గించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే మరికొన్ని సవరణల కోసం సామాన్యులు ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతమున్న 5%, 12%, 18%, 28% నాలుగు శ్లాబుల నుంచి కేవలం రెండు శ్లాబులను మాత్రమే ప్రతిపాదించారు. నిత్యావసర వస్తువులకు 5 శాతం, అత్యవసరం కాని వస్తువులకు 18 శాతం. వీటితో పాటుపొగాకువంటిహానికరవస్తువులు, రూ.50 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ధర కలిగిన కార్లపై అదనంగా 40 శాతం శ్లాబ్ ను ప్రతిపాదించే అవకాశం ఉంది. 12 శాతం కేటగిరీలోని వెన్న, పండ్ల రసాలు, డ్రై ఫ్రూట్స్ వంటి 99 శాతం వస్తువులు5 శాతం పరిధిలోకిరానున్నాయి. వీటితో పాటు నెయ్యి, తాగునీరు (20 లీటర్లు), నామ్కీన్, కొన్ని బూట్లు, దుస్తులు, మందులు, వైద్య పరికరాలపై పన్ను 12 శాతం నుంచి 5 శాతం పన్ను శ్లాబుకు తీసుకొచ్చే అవకాశం ఉంది. సాధారణంగా ఉపయోగించే పెన్సిళ్లు, సైకిళ్లు, గొడుగులు, హెయిర్ పిన్స్ వంటి వస్తువులను కూడా 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకురావచ్చు.

### జీఎస్టీ తగ్గించే అవకాశం ఉన్న వస్తువుల జాబితా ఇలా

- వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు: టూత్ఫ్, షాంపూ, సబ్బు, టాల్కమ్ పౌడర్
- పాల ఉత్పత్తులు: వెన్న, జున్ను, మజ్జిగ, పనీర్ మొదలైనవి.
- రెడీ టు ఈట్ ఫుడ్స్: జామ్ లు, ఊరగాయలు, స్నాక్స్, చట్నీలు మొదలైనవి.
- కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్: ఏసీలు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు.
- ప్రైవేటు వాహనాలు: చిన్న కార్లు, హైబ్రిడ్ కార్లు, మోటార్ సైకిళ్లు, స్కూటర్లు.

చాలా వరకు ఆహార, వస్త్ర ఉత్పత్తులు 5 శాతం జీఎస్టీ పరిధిలోకి వస్తాయి. జీవిత, ఆరోగ్య బీమాపై సున్నా శాతం జీఎస్టీ ప్రతిపాదించారు. కొన్ని కేటగిరీలకు చెందిన టీవీలు, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు కూడా తగ్గే అవకాశం ఉందని, వీటిపై ప్రస్తుతమున్న 28 శాతం నుంచి 18 శాతం పన్ను విధించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం వాహనాలపై 28 శాతం జీఎస్టీ విధిస్తుండగా, ఇప్పుడు వాటిపై వేర్వేరు రేట్లను వర్తింపజేయవచ్చు. ఎంట్రీ లెవల్ కార్లపై 18 శాతం పన్ను వర్తిస్తుంది. ఎస్ యూవీలు, లగ్జరీ కార్లపై 40 శాతం.

## మరోసారి భూముల వేలానికి సిద్ధమైన సర్కార్

మొదటి పేజీ తరువాయి

83/1లో ఉన్న 18.67 ఎకరాలను సర్కార్ వేలం వేయనుంది. ఎకరా రూ.101 కోట్లకు విక్రయించనున్నట్లు తెలంగాణ స్టేట్ ఇండస్ట్రీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్ ఐఐసీ) ప్రకటించింది. ఇదే ధరకు అమ్ముడుపోతే దాదాపుగా రూ.1900 కోట్లు ప్రభుత్వంకు రానున్నాయి. ఒకవేళ వేలంలో పోటీ ఉంటే మరింత ఎక్కువ సొమ్ము సర్కార్ ఖాతాలో చేరుతుంది. గత నెలలో తెలంగాణ ప్రభుత్వం కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ)కు చెందిన 7.8 ఎకరాల భూమిని ఈ-వేలం ద్వారా విక్రయించిన విషయం తెలిసిందే. ఎకరం రూ.70 కోట్లు పలకగా గోద్రెజ్ ప్రాపర్టీస్ కొనుగోలు చేసింది. కేపీహెచ్‌బీ భూముల ద్వారా ప్రభుత్వంకు రూ.547 కోట్లు వచ్చాయి. ఈ భూముల కోసం గోద్రెజ్ ప్రాపర్టీస్‌తో పాటు అరబిందో రియల్టీ, ప్రెస్టీజ్ ఎస్టేట్స్, అశోక బిల్డర్ వంటి ప్రముఖ నిర్మాణ రంగ సంస్థలు పోటీపడ్డాయి. ఎకరాకు రూ.40 కోట్లను కనీస ధరగా నిర్ణయించగా గోద్రెజ్ అత్యధిక ధరతో బిడ్ దాఖలు చేసింది. అంతకుముందు కూడా భూముల వేలం ద్వారా ప్రభుత్వానికి భారీ ఆదాయం వచ్చింది.

## ఎరువుల ధరలపై కేంద్రంతో చర్చ



**వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ మినహాయించాలి**

**కేంద్ర మంత్రికి తుమ్మల నాగేశ్వరరావు విజప్తి**

**పామాయిల్ గెలలకు మద్దతు ధర పెంపుపై చర్చ**

**మద్దతు ధర టన్నుకు రూ. 25 వేలు చేయాలని డిమాండ్**

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ తో మంత్రి తుమ్మల రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. పామాయిల్ గెలలకు టన్నుకు రూ. 25 వేలు కనీస మద్దతు ధరను కల్పించాలన్నారు. ఆయిల్ పామ్ పై దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మంత్రి తుమ్మల విజప్తి చేశారు. తెలంగాణలోని నారాయణపేట, ములుగు, కొమురం భీం, ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకంలో చేర్చాలని కోరారు. వ్యవసాయ యంత్రాలపై, మైక్రో ఇరిగేషన్ పరికరాలపై ఉన్న 12 శాతం జీఎస్టీ మినహాయించాలని విజప్తి చేశారు. ఫాస్ఫరస్, పొటాషియం, సల్ఫర్ వంటి రసాయన పోషకాలపై సబ్సిడీ పెంచి యూరియాతో సమానంగా ధరలో సమతుల్యత తీసుకు రావాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను మంత్రి తుమ్మల కోరారు.

## కవిత కొత్తగా చెప్పిందేమి లేదు



హైదరాబాద్, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): కల్వకుంట్ల కవిత కొత్తగా ఏమీ చెప్పలేదని చాలా కాలంగా తాము చెబుతున్న విషయాలనే ఇప్పుడు ఆమె చెప్పారని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. జడ్పీ అధ్యక్షుడిగా తనను ఎవరు ఓడించారో గతంలో కేసీఆర్ కు చెప్పానని అయినా ఆ రోజు కేసీఆర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, హరీశ్ రావు ఒకటే ఫ్లైట్ లో వచ్చారనే విషయం వాళ్లిద్దరు కుమ్మక్కై మెదక్ లో నన్ను ఓడించాలని చూస్తున్నారనే విషయాన్ని 22 మార్చి 2024 లోనే తాను మీడియా ముందుకు వచ్చి చెప్పానన్నారు. 20 మార్చి 2024 ఏయిరిండిలా విమానంలోని బిజినెస్ క్లాస్ లో రేవంత్ రెడ్డి, హరీశ్ రావు కలిసి ట్రావెల్ చేశారని నన్ను ఓడించేందుకు చర్చించుకున్నారన్నారు. ఇవాళ హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు బీఆర్ఎస్ ఎమ్మెల్సీల అవినీతిని పార్టీ నుంచి సస్పెండ్ కాకముందు మాట్లాడి ఉంటే బాగుండేదన్నారు. కవిత మాటలను చూస్తే బీఆర్ఎస్ పార్టీ అంతా అవినీతి పునాదుల మీద విస్తరిచబడిందనేది అర్థమవుతోందన్నారు.

కేసీఆర్ క్లబ్ లు బంద్ చేస్తే మీరు పబ్బులు నడిపిన విషయం అందరికి తెలిసిందే టానిక్ అంశం చిన్నదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీల అక్రమాలకు అడ్డుఅదుపు లేకుండా పోయిందని రూ. 750 కోట్లతో ఎమ్మెల్సీ పోచంపల్లి విల్లా కడుతుంటే, మరో ఎమ్మెల్సీ నవీన్ రావు అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. కవిత ఇంకా చాలా విషయాలు మాట్లాడాలని రాబోయే ఎపిసోడ్ లో మరిన్ని విషయాలు మాట్లాడాలన్నారు. బీఆర్ఎస్ పెద్దలు చేసిన అవినీతిని కవిత బయటపెడితే బాగుటుందన్నారు. సొంత కుటుంబాన్ని కాపాడుకోవాలనే కవిత ఆలోచనను తప్పు పట్టడం లేదు. కానీ బీఆర్ఎస్ అధికారంలో ఉండగా సొంత నేతల అవినీతిపై ఎందుకు మాట్లాడలేదన్నారు. బొల్లారం. పటాన్ చెరు, ఆదిబట్ల, బాలానగర్ భూముల కన్వర్షేషన్ విషయంలో కవిత మాట్లాడతారని భావించాం కానీ మాట్లాడలేదన్నారు. మేము మాట్లాడితే కక్ష సాధింపు అంటారు కాబట్టే కవితనే మాట్లాడాలన్నారు. కవిత చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎంక్వయిరీ చేయాలన్నారు. హరీశ్ రావు పాల వ్యాపారంపై అయోధ్యరెడ్డి చేసిన ట్వీట్ పై ఆయన స్పందించాలన్నారు. బీఆర్ఎస్ నేతలపై బరుద వేసి కవిత వెళ్లాలని అనుకుంటున్నారేమో కానీ ఇవన్నీ మేము ఇదివరకు మాట్లాడిన విషయాలేనన్నారు. కవిత చెప్పనట్లు మోకిలాలో ఎమ్మెల్సీ పోచంపల్లి చేస్తున్న ప్రాజెక్టులు, మరో ఎమ్మెల్సీ నవీన్ రావు అక్రమాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏసీబీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందరి గురించి మాట్లాడుతున్న కవిత ఓ వ్యక్తిని మర్చిపోయారని రఘునందన్ రావు అన్నారు. సంతోష్ రావుకు బంధువు డీసీపీ సందీప్ రావు ను పెట్టుకుని దుబ్బాక ఉప ఎన్నికల్లో మమ్మల్ని ఇబ్బందులు పెట్టారని ఆరోపించారు. సందీప్ రావు పోలీసులలో సూపర్ మ్యాన్ అని, ఫోన్ ట్యాపింగ్, డబ్బులు పట్టుకోవడంలో ఈయనది కీలక పాత్ర అన్నారు. ఈయన పేరును ఎవరు పట్టించుకోవడం లేదు కానీ నార్సింగి టాస్క్ ఫోర్స్ డీసీపీగా ఉంటూ వీరి నాయకత్వంలో నా ఇంటి చుట్టూ పోలీసులను పెట్టి నానాయాగి చేశారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి వ్యవహారంపై మాట్లాడుతారని ఆశించామన్నారు.

## మార్చి నాటికి నక్సలైట్లను నిర్మూలించి తీరుతాం

మొదటి పేజీ తరువాయి



కాల్చి చంపిన కాంగ్రెస్ నేతల కుటుంబ సభ్యులైన శ్రీధర్ బాబు, పర్ణికారెడ్డి నక్సలిజం ఫిలాసఫీని ఆమోదిస్తారా? అని ప్రశ్నించారు. నక్సలిజం ఓ ఫిలాసఫీ అని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే ఏమనాలని ప్రశ్నించారు. తుపాకీ పట్టి అమాయకులను, ఆదివాసీ బిడ్డలను చంపడం సిద్ధాంతమా?, అడ్డొచ్చిన పోలీసులను మందు పాతరలు పెట్టి చంపడమే నక్సలిజం సిద్దాంతమా?. నుదిటిపై తుపాకీ పెట్టి కాలుస్తుంటే వాళ్లతో చర్చలు జరపాలా?. కాంగ్రెస్ నేతలను కాల్చి చంపిన చిట్టెం నర్సిరెడ్డి మనవరాలు పర్ణికారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు. అట్లాగే శ్రీపాదరావును కాల్చి చంపారు. ఆయన కొడుకు శ్రీధర్ బాబు నక్సలైట్ల ఫిలాసఫీకి మద్దతిస్తారా?. రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన ప్రభుత్వాలను తుపాకీ గొట్టంతో కూలుస్తామంటే ఊరుకుందామా?. జాతీయ జెండాలను తగలబెట్టి నల్లా జెండాలను ఎగరేసే నక్సలైట్ల ఫిలాసఫీకి మద్దతిస్తారా?. ప్రభుత్వంలో నక్సలైట్ల తుపాకీ గొట్టానికి స్థానం లేదు. అందుకే వచ్చే మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలించి తీరుతాం. అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ఆదివాసీ గూడెంలకు, తండాలకు, మారుమూల పల్లెలకు అందిస్తాం. అని బండి సంజయ్ తెలిపారు.

## కవిత ఎపిసోడ్ రాజకీయ కుటుంబ డ్రామా



హైదరాబాద్, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలపై మంత్రి సీతక్క స్పందించారు. బుధవారం మీడియా ప్రతినిధులతో సీతక్క చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కవిత ఎపిసోడ్ పెద్ద రాజకీయ కుటుంబ డ్రామా అని విమర్శించారు. తెలంగాణ జాతిపితగా చెప్పుకునే కేసీఆర్ కుటుంబ సమస్యను పరిష్కరించుకోలేని బలహీన పరిస్థితుల్లో ఉన్నాడా? అని ప్రశ్నించారు. నలుగురు కుటుంబ సభ్యులను కూర్చోబెట్టి మాట్లాడి సర్దుబాటు చేయలేని స్థితికి చేరుకున్నాడా అని అడిగారు. కాళేశ్వరంలో కేసీఆర్ కుటుంబం అవినీతి బయట పడేసరికి కుటుంబ సభ్యులు గొడవపడి టాపిక్‌ను డైవర్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అవినీతి సొమ్ము, అక్రమ సంపాదన పంపకాల్లో వచ్చిన తేడాలతోనే కేసీఆర్ కుటుంబ సభ్యులు గొడవలు పడుతున్నారని అన్నారు. సంతోష్ రావు బినామీగా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పందల కోట్లు సంపాదించారని కవిత ఆరోపించింది. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ములుగులో నన్ను ఓడగొట్టేందుకు వందల కోట్లు ఖర్చు చేశాడు. కవిత ఆరోపించిన బినామీ ఆస్తులపై బీఆర్ఎస్ ఎందు స్పందించడం లేదు అని ప్రశ్నించారు. కేటీఆర్ ప్రోత్సాహం లేనిది కవితను సస్పెండ్ చేయడం సాధ్యమా? అని అనుమానం వ్యక్తం చేశారు. కేటీఆర్‌ను కవిత వెనకేసుకురావడం కూడా పెద్ద డ్రామా అని చెప్పారు. మొదట కేటీఆర్‌ను టార్గెట్ చేసిన కవిత ఇప్పుడు హరీష్ రావు, సంతోష్ రావులను టార్గెట్ చేశారని గుర్తుచేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ మహిళా నాయకులు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. రేపు మళ్లీ కేసీఆర్ కుటుంబం మొత్తం ఒక్కటవుతుందని అనవసరంగా కేసీఆర్, కేటీఆర్ దృష్టిలో పడాలని కవితపై నోరు జారితే మీకే ఇబ్బంది అని హితవు పలికారు. కవితను విమర్శించిన బీఆర్ఎస్ మహిళా నాయకులు కచ్చితంగా నష్టపోతారని అన్నారు.

## 10 హామీల్లో 8 నెరవేర్చినా..



సిద్ధిపేట, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): సిద్దిపేటలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రెస్‌మీట్ నిర్వహించి పలు అంశాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సింగరేణి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడాన్ని ఆశ్చర్యకరంగా పేర్కొన్న ఆయన, పార్టీ ఇచ్చిన 10 హామీల్లో 8 నెరవేర్చినా ప్రజలు విశ్వాసం చూపలేదని అన్నారు. కాంగ్రెస్ 22 నెలల పాలనలో ఎవ్వరూ సంతోషంగా లేరని, ముఖ్యంగా రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని విమర్శించారు. ఎన్నికల ముందు హామీల జాతర పెట్టిన కాంగ్రెస్, ఎన్నికల తర్వాత మాత్రం చెప్పుల జాతర మిగిల్చిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆనాటి రోజులు తిరిగి తెస్తానని రేవంత్ నిజమే చెప్పాడు కానీ చెప్పి మరీ నిజాయితీగా మోసం చేశాడు అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓవర్ కాన్ఫిడెన్స్ కారణంగానే వెనుకబడ్డామని అంగీకరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయమై కేటీఆర్ విపులంగా వివరించారు. గోదావరి జలాలు సమృద్ధిగా దొరికే మెడిగడ్డలో ఈ ప్రాజెక్టును నిర్మించామని, 21 పంప్ హౌస్‌లు, 19 సబ్‌స్టేషన్లు, 15 రిజర్వాయర్లు, వందల కిలోమీటర్ల సొరంగాలు, వేల కిలోమీటర్ల గ్రావిటీ కాల్వలతో ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా కాళేశ్వరం నిలిచిందని అన్నారు. ఇలాంటి ప్రాజెక్టు కట్టినా కేసీఆర్‌పై సీబీఐ విచారణ పెట్టడం ఆశ్చర్యమని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో కరోనా సమయంలో కూడా ఆదాయం సున్నా అయినా సంక్షేమ పథకాలు ఆగలేదని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు మాత్రం ఢిల్లీకి మూటలు మోయడమే పని చేసుకుంటున్నారని విమర్శించారు. కేంద్రం తెలంగాణ అప్పులు మూడు లక్షల కోట్లకు పైగా ఉన్నాయంటూ అబద్ధాలు చెబుతోందని, వాస్తవానికి బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 10, 11 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. తెలంగాణపై కేసీఆర్‌కి ఉన్న ప్రేమ కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఉండదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలను దండుపాళ్యం బ్యాచ్ గా అభివర్ణించిన ఆయన, మన దగ్గర ఉన్న బంగారాన్ని ఎత్తుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు అని ఆరోపించారు.బీ

## బీఆర్ఎస్ సభ్యత్వానికి కవిత రాజీనామా

మొదటి పేజీ తరువాయి

జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత మీడియా సమావేశంలో మాట్లాడుతూ మా కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసి పార్టీని హస్తగతం చేసుకోవాలని కొందరు ఎదరుచూస్తున్నారు. నాపై కుట్రలు జరిగాయి. నాపై కుట్రలు జరుగుతుంటే చెల్లిగా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌ని నాపై ప్రచారాన్ని ఆపాలని వేడుకున్నాను. పార్టీలో ఏం జరుగుతుందో చూడండి నాన్న. నేను కూడా మీలాగానే ముఖం మీదనే మాట్లాడతాను. రేపు కేటీఆర్, మీపై కూడా కుట్ర జరగొచ్చు.

### బంగారు తెలంగాణ అవుతుందా?

కేసీఆర్‌పై నాకెందుకు కోపం. నా తల్లితో నేను మాట్లాడలేకపోతున్నాను. అదే నా బాధ. తల్లితో మాట్లాడకుంటే ఎలా ఉంటుందో అది అనుభవించిన వారికే తెలుసు. నా తండ్రి కేసీఆర్ చిటికెన వేలు పట్టుకుని ఓనమాలు నేర్చుకున్నా. ఆయన స్ఫూర్తితోనే సామాజిక తెలంగాణ అని మాట్లాడా. స్వతంత్ర భారతంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన గొప్ప నాయకుడు కేసీఆర్. చెప్పింది చెప్పినట్లు ఆయన చేశారు. ప్రతి కులాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు. అది సామాజిక తెలంగాణ కాదా? నేనేమైనా తప్పు మాట్లాడానా? సామాజిక తెలంగాణ భారత రాష్ట్ర సమితి అవసరం లేదా? భౌగోళిక తెలంగాణ వస్తే సరిపోతుందా? బంగారు తెలంగాణ అంటే హరీశ్‌రావు, సంతోష్ ఇళ్లలో బంగారం ఉంటే అవుతుందా?. నేను రామన్నను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా నాకైతే అనుమానమే. రేపు ఇదే ప్రమాదం రామన్నకు కూడా పొంచి ఉంది. హరీష్ రావు బీజేపీతో కూడా టచ్‌లో ఉన్నారు. హరీష్, రేవంత్ ఒకే విమానంలో పర్యటించినప్పటి నుంచే నాపై కుట్రలు ప్రారంభమయ్యాయి. డబ్బు సంపాదించాలని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం నన్ను పార్టీ నుంచి బయటకు పంపారు. నాన్న ఇప్పటికైనా మేలుకోండి. నాన్న, రామన్నా జాగ్రత్తగా ఉండండి. పార్టీని కాపాడండి అని వ్యాఖ్యలు చేశారు. చివరగా జై కేసీఆర్, జై తెలంగాణ అని నినాదం ఇచ్చారు. తాను ఏ పార్టీలో చేరడం లేదని క్లారిటీ ఇచ్చారు. అన్ని వర్గాలతో మాట్లాడి, భవిష్యత్ నిర్ణయం తీసుకుంటానని చెప్పుకొచ్చారు.

## హీరో రాజ్ తరుణ్‌పై మరో కేసు

### నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎఫ్ఐఆర్ నమోదు



హైదరాబాద్, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): టాలీవుడ్ యంగ్ హీరో రాజ్ తరుణ్‌పై మరో కేసు నమోదు అయింది. రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎఫ్ఐఆర్ అయింది. జూన్ 30న తన అనుచరులతో కలిసి రాజ్ తరుణ్ నా కుటుంబసభ్యులపై దాడి చేశారని మాజీ ప్రేయసి లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంగారం ఎత్తుకెళ్లడంతో పాటు కుక్కను చంపారని ఆరోపించారు. ఈ ఘటనలో తన తండ్రి గాయపడినట్లు తెలిపారు. ఇది సైబరాబాద్ సీపీ దృష్టికి వెళ్లగా ఆయన ఆదేశాలతో నార్సింగి పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు. కాగా, 2016లో హీరో రాజ్ తరుణ్‌తో కలిసి కోకాపేటలో విల్లా కొనుగోలు చేశానని, వ్యక్తిగత విభేదాల కారణంగా 2024 మార్చి నెలలో రాజ్ తరుణ్ ఇంటిని ఖాళీ చేశాడని లావణ్య తెలిపింది.

## గురుకుల పాటశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): బుధవారం జిల్లా కేంద్రంలోని గుమ్ముదూరు లోని మహాత్మా జ్యోతిబాపులే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాటశాల (బాలురు)ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులు, వంటగదిని ఆయన పరిశీలించారు. వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం పరిశుభ్రమమైన వేడి ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాటాలు భోదించాలని అన్నారు. షెడ్యూల్ వారిగా సిలబస్ పూర్తి చేయాలని, పూర్తి అయిన పాట్యమ్శాలపై విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తెలుసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా తరగతి గదిలోని విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల హాస్టల్ గదులను పరిశీలించి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ తనిఖీలో గురుకుల పాటశాల ప్రిన్సిపాల్, ఉపాద్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఈ నెల 5 వ తేదీన జీపీఓలకు నియామకపత్రాలు జారీ

### రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ సూచించారు. బుధవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైటెక్స్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా, భోజన సదుపాయాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు.వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లాకి సంబంధించి 151 మంది గ్రామ పరిపాలనాధికారులుగా నియామక పత్రాలు తీసుకోనున్నారని ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ స్కూల్‌లో 5 వ తరగతి ప్రవేశ ప్రకటన

మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ఏటూరునాగారంలో ఐదవ తరగతి ప్రవేశం కొరకు దేహాదారుఢ్య నైపుణ్య పరీక్షను సెప్టెంబర్ 8 మరియు 9వ తేదీలో నిర్వహించబడునని కావున ఆసక్తి గల విద్యార్థులు ఆధార్ కార్డు, కులము, ఆదాయము సర్టిఫికేట్ మరియు నాలుగు కలర్ ఫోటోలను తీసుకొని %ు+ుఔ=% స్పోర్ట్స్ బాయ్స్ స్కూల్ ఏటూరునాగారం నందు ఉదయం 8:00 గంటలకు హాజరుకావాలని ములుగు జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ టి. హరిసింగ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత: 4వ తరగతి పాస్ అయి ఉండాలి, ఐదో తరగతి చదువుతున్న వారు కూడా అర్హులు. పాత వరంగల్ జిల్లా విద్యార్థులందరూ అర్హులే. సీట్లు రోస్టర్ విధానము: %ాు- 58, ాజ-05, దీజ-05, ాజ%-05, మైనార్టీ-5, గురుకుల ఉద్యోగులకు-01, స్పోర్ట్స్ కోట -01 మొత్తం 80 సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9441619409, 9449448157, 8096484759, 9866850347

## 108 సిబ్బందికి షెల్టర్ ఏర్పాటు చేయాలి

### జిల్లా ఉపాధ్యక్షులు మారపెల్లి విజయ్ కుమార్ డిమాండ్




శాయంపేట, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): శాయంపేట మండల కేంద్రంలో ఉన్న 108 సిబ్బందికి ఉండడానికి షెల్టర్ ఏర్పాటు చేయాలని బహుజన సంక్షేమ సంఘం బీఎస్ఎస్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారపెల్లి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారపెల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ శాయంపేట మండలానికి 108 అంబులెన్స్ కేటాయించినారు కానీ సిబ్బంది ఉండడానికి షెల్టర్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 108 సిబ్బందికి డ్యూటీ లేని సమయంలో అనేక దిక్కులలో చెట్ల కింద కూర్చుంటూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ 108 సిబ్బంది సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే అయినటువంటి గండ్ర సత్యనారాయణ రావు తక్షణమే స్పందించి 108 సిబ్బందికి షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు ఈ సమావేశంలో రేణికుంట్ల ప్రేమ్ కుమార్ ,చేన్నబోయిన కొమురయ్య యం విజయ్ ,చేన్న బోయినరాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పలుకు జగదాంబ పలుకు

### దోపిడే ఎజెండాగా
### గత పాలకుల పనితీరు
### కాళేశ్వరం మొత్తం కమిషన్లకు
### దారాదత్తమ్
### తెలంగాణ సెంటిమెంట్ తో
### రాష్ట్రాన్ని దోచుకున్నారు
### అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే
### బిఆర్ఎస్ ఆందోళనలు
### సంక్షోభంలో గత టిఆర్ఎస్ పార్టీ
### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి
### శంకర్ కీలక వ్యాఖ్యలు




షాద్ నగర్, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): కేసిఆర్ ఆయన అల్లుడు హరీష్ రావు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో వేలకోట్ల అవినీతి జరిగిందని కట్టిన ప్రాజెక్టు మూన్నాళ్ళ ముచ్చటగా మిగిలిందని స్వయంగా కవిత చెబుతుంటే, వాస్తవాలు జీర్ణించు కోవడంలేదని షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఘాటుగా విమర్శించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ కన్న కూతురు కవిత కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి గురించి ప్రస్తావిస్తుంటే బిఆర్ఎస్ నాయకులు భయపడుతున్నారని, అందుకే కవితను పార్టీ నుండి బహిష్కరించారని ఎమ్మెల్యే శంకర్ ఎదేవా చేశారు. గత పది ఏళ్లలో అవినీతి అక్రమాలు పెచ్చుమిరిపోయాయని వేల కోట్ల రూపాయలు కేసీఆర్ కుటుంబం దండుకుందని ఆరోపించారు. వాస్తవాలను చెబుతుంటే ఉల్టా చోర్ కొత్వాల్ దాటా అన్నట్లు అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను కాల్చడం ఏమిటని ప్రశ్నించారు.కేసిఆర్ ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ, కాకతీయ పథకాలపై చేసిన అవినీతి అక్రమాలు దోపిడీనీ ప్రజలు గ్రహిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దోపిడీ ఎజెండాగా సెంటిమెంటుతో తమకు అనుకూలంగా మార్చుకున్న కేసీఆర్ కుటుంబం ఇప్పుడు నాశనం దిశగా వెళుతుందని అన్నారు. చేసిన పాపాలు ఊరికే పోవనీ ఎమ్మెల్యే శాపనార్థాలు పెట్టారు.జస్టిస్ ఘోష్ నివేదిక చాలా స్పష్టంగా ఉందని తమపై ఎక్కడ చర్యలు తీసుకుంటారని, భయపడి హైకోర్టును ఆశ్రయించడం వారి అవినీతి అక్రమానికి భయానికి నిదర్శనంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. కన్న కూతురే మిమ్మల్ని దొంగ అన్నప్పుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలు కాల్చే అర్హత మీకుందా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. తాము చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు చట్టాలను ఆసరాగా చేసుకుని అందులోనిలోసుగులతో కాళేశ్వరం వ్యవహారంలో తమపై చర్యలు చేపట్టకుండా కేసీఆర్ ఆయన అల్లుడు హరీష్ రావు కోర్టుకు పరుగులు తీస్తున్నారని ఎద్దేవా చేశారు.జస్టిస్ గోష్ నివేదికలో చాలా స్పష్టంగా కెసిఆర్ హరీష్ రావు చేసిన అవినీతి గురించి ప్రభుత్వ తప్పిదాల గురించి ఉందని భావించి ముందు జాగ్రత్తగా తమపై చర్యలు తీసుకోకుండా కోర్టును ఆశ్రయించారని పేర్కొన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని,దీని ఆధారంగా తమపై ఏకపక్షంగా చర్యలు తీసుకోకుండా అడ్డుకోవాలని కోర్టును ఆశ్రయించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,హరీష్ రావు నిజాయితీ నిబద్ధత ఎట్టకేలకు ప్రజలకు తెలిసిపోయిందన్నారు.

**తెలంగాణ సెంటిమెంట్ తో రాష్ట్రాన్ని దోచుకున్నారు**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు తాజా పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని అంబ పలుకు జగదంబ పలుకు మాదిరిగా బిఆర్ఎస్ పార్టీ సంక్షోభంలో కూరుకు పోతుందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. 10 సంవత్సరాల పాటు తెలంగాణ సెంటిమెంట్ తో రాష్ట్రాన్ని ఏలిన పాలకులు ఇప్పుడు మట్టి కొట్టుకుని పోయే సమయం ఆసన్నమైందని ఇదంతా వాళ్లు చేసుకున్న పాపమే అని అన్నారు. బ్రిటిష్ పాలనకు ఆనాడు చరమగీతం పాడాక కాంగ్రెస్ ప్రభుత్వం పదుల సంఖ్యలో సాగు తాగు నీటి కోసం అనేక ప్రాజెక్టులను నిర్మించిందని అన్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీపాద, నిజం సాగర్, ఇలాంటి అనేక ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో పటిష్టంగా నిర్మించిందని గుర్తు చేశారు. దోపిడి ఎజెండాగా పెట్టుకుని పదేళ్లపాటు సిగ్గు లేకుండా దోచుకొని ఇప్పుడు తగుదునమ్మా అని నీతి మాటలు మాట్లాడితే ప్రజలు హర్షించరని ఎమ్మెల్యే హితవు పలికారు. మిమ్మల్ని ప్రజలే కాదు ఆ దేవుడు కూడా క్షమించడని ఎమ్మెల్యే అన్నారు. మీరు చేసిన అవినీతి అక్రమాలు అన్ని ఇన్ని కావనీ అన్నింటిని ఆ పైవాడు చూస్తున్నాడని అందుకే పోయేకాలం దాపురించిందని ఎమ్మెల్యే నానా శాపనార్థాలు పెట్టారు. కొందరు వెదవలు కాళేశ్వరం ప్రాజెక్టుపై అవినీతి జరిగితే జరగలేదని శుద్ధపూసల్లా మాట్లాడుతున్నారని, సీఎం దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తున్నారని అవగాహన లేని వెదవ సన్యాసులు అని ఎమ్మెల్యే రాజకీయంగా తులనాడారు. బిఆర్ఎస్ కార్యకర్తలు కూడా ఇలాంటి నాయకుల గురించి గ్రహించాలని వారి ఖబద్ధహస్తాల్లో చిక్కి భవిష్యత్తు అంధకారం చేసుకోకూడదని సూచించారు. అధికారం ఉన్నప్పుడు ఎవరిని పట్టించుకోకుండా ఇష్టం వచ్చిన అక్రమాలు చేసి ఇప్పుడు రోడ్డుపై సిగ్గు లేకుండా ఆందోళన చేపడుతున్నారని అసలు ఈ ఆందోళనలు ఎందుకని ప్రశ్నించారు. కెసిఆర్ చేసిన అవినీతిపై జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఇస్తే కోర్టుకు ఎందుకు వెళ్లారు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్,పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, గూడ వీరేశం, కే చెన్నయ్య, రఘునాయక్, మసూద్ ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, మల్లేష్ జాకారం చంద్రశేఖర్, మహమ్మద్ ఇబ్రహీం, సీతారాం, లింగారెడ్డి గూడెం అశోక్, రాయికల్ శ్రీనివాస్, అంబటి ప్రభాకర్, ముబారక్ ఖాన్, సింగారం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మీసేవ సెంటర్ల ఆకస్మిక తనిఖీలు

### నిర్ణీత రుసుము కంటే ఎక్కువ
### వసూలు చేస్తే చర్యలు తప్పవు
### అతి త్వరలో నూతన
### ఆధార్ సేవ కేంద్రాలు ఏర్పాటు
### ఈ -డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్
### ములుగు జిల్లాలో వరుస తనిఖీలు
### ఆపరేటర్లు ప్రజలకు ఎప్పుడూ
### అందుబాటులో ఉండాలి





ములుగు జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): వాజేడు మరియు వెంకటాపురం (నూ) లోని జగన్నాధపురం, పేరూరు, వాజేడు, ఆలుబాకా, పాత్రపురం, మోర్రివానిగూడెం మీసేవ కేంద్రాలను ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఇప్పుడు అందుబాటులో ఉండి %జుూణ% గైడ్లైన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. ఆపరేటర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని రకాల మీసేవ, భూభారతి మరియు మిగతా ఆన్లైన్ సర్వీస్ లను ప్రజలకు అందించాలని సూచించారు. మీసేవ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చార్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తాహాసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఆదేశించారు. వాజేడు మరియు వెంకటాపురం మండల ప్రజలు ఆధార్ సేవల గురించి ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించి అదనపు కొత్త ఆధార్ సెంటర్ ని మండల కేంద్రంలలో అతి త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. కళ్యాణ లక్ష్మి భర్త మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు. నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మరియు మీసేవ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ సూది స్వప్న లక్ష్మారెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



గోవిందరావుపేట, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): గోవిందరావుపేట మాజీ వైస్ ఎంపీపీ సూది స్వప్న- లక్ష్మారెడ్డి ఆరోగ్య రీత్యా వెన్నుముక సర్జరీ చేయించుకుని తమ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న భూక్య జంపన్న సూది స్వప్న- లక్ష్మారెడ్డి నివాసానికి విచ్చేసి తమ ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జంపన్నతో పాటు %వఇ% ఎంపీటీసీలు వేలిశాల స్వరూప, ఆలూరి శ్రీనివాసరావు, మాజీ ఆత్మ చైర్మన్ రమణయ్య, బి ఆర్ ఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు దిడ్డి మోహన్ రావు, ఉద్యమకారులు సురేష్ నాయక్, బీఆర్ఎస్ మండల నాయకులు పోరిక స్వామి నాయక్, అజ్మీర బిక్కు నాయక్, వాంకుడోత్ రాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# సమ్మక్క- సారక్క జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలి

**తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక సమ్మక్క-సారక్క జాతర**

**జాతర చుట్టూ పక్కల శాశ్వత నిర్మాణాలు పట్టిష్టంగా ఉండాలి**

**కుంభమేళాలు నిర్వహించిన సంస్థలే మాస్టర్ ప్లాన్ రూపకల్పన**

**సచివాలయంలో మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్షా సమావేశం**

**రివ్యూలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





హైదరాబాద్, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సమ్మక్క సారక్క వనదేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గతం కంటే ఈ సారి చాలా ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయం కాన్ఫరెన్స్ రూంలో మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో జరగ్గా మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్, ములుగు కలెక్టర్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు. పలుమార్లు కుంభమేళలు నిర్వహించిన సంస్థకు మాస్టర్ ప్లాన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్టు అధికారులు మంత్రులకు వివరించారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్ ను మంత్రులు ప్రత్యేకంగా పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై మంత్రులు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహా మేడారం జాతరలోపు పూర్తి చేయాల్సిన పనులను త్వరగా చేపట్టాలని మంత్రులు సూచించారు. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా తగిన మేరకు డిజైన్లు మార్చాలన్నారు. భక్తుల సందర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని మంత్రులు చెప్పారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించాలన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా మేడారం పరిసరాలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా మేడారం జాతరకు రూ. 150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ముందుకు వెళతామన్నారు. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారుల ను భాగస్వామ్యం చేస్తామన్నారు. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తామన్నారు. సమ్మక్క, సారలమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ వస్తుందని మంత్రులు చెప్పారు. దేశ విదేశాల నుంచి వచ్చే వారి కోసం సకల సౌకర్యాలు కల్పించేందుకు పట్టిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు జరిగితే మేడారం జాతర మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతర సమయంలో వెహికల్ మేనేజ్మెంట్ సరైన విధంగా ఉండేలా డిజైన్‌లు రూపకల్పన చేయాలన్నారు. ప్యూరిఫైడ్ వాటర్ అందించాలని మంత్రి సురేఖ సూచించారు. బెల్లం కింద పడకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అడ్లూరి సలహానిచ్చారు. బ్యాటరీ వెహికల్స్ ను వినియోగించుకోవాలన్నారు. క్రౌడ్ మేనేజ్ మెంటుకి ఏఐ ఎనబుల్డ్ కెమెరాలను ఉపయోగించాలన్నారు. సేవా పద్ధతిన భక్తులను మ్యాన్ పవర్ కింది వినియోగించుకోవాలన్నారు. వనజాతర వస్తున్న తరుణంలో దారి పొంటి ఉన్న టెంపుల్స్ ను కూడా అవసరమైన మేరకు అలంకరణ చేయాలన్నారు. ఈ క్రమంలో భక్తులు ఆయా టెంపుల్‌లను దర్శించుకుంటారని మంత్రి సురేఖ చెప్పారు. జాతర వెళ్ళే దారి ఇందిరా మహిళా క్యాంటీలను ద్వారా తినుబండారాలను అందే విధంగా చూడాలన్నారు. అవసరమైతే అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలను వివిధ ప్రదేశాల్లో ఉపయోగించుకొని తగు సేవలు భక్తులకు అందజేయాలన్నారు. జాతర విజయవంతం రహదారులపై ఆధారపడి ఉంటుందని అందుకే, మేడారం – ఊరట్టం, మేడారం – కన్నెపల్లితో పాటు మరో నాలుగు మార్గాల విస్తరణ పనులు చేపడుతున్న వివరాలు మంత్రులకు అధికారులు తెలిపారు. నేషనల్ హైవే అధికారులతో అవసరమైతే మరొకసారి రివ్యూ చేయాలని మంత్రులు నిర్ణయించారు. సమ్మక్క, సారక్క అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పూర్వం నుంచి చోటుచేసుకున్న మార్పులు, పూజారుల ప్రమేయం, అంగీకారంతోనే చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు. గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని మాస్టర్ ప్లాన్ లో భాగంగా దాన్ని క్రమబద్దీకరించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. డిసెంబర్ వరకు ఎంతమేరకు వర్కులు పూర్తవుతాయో చెప్పాలన్నారు. మాస్టర్ ప్లాన్‌లో మొత్తం రెండు ఫేజ్‌లు గా స్థానికంగా అభివృద్ధి పనులు చేపడుతున్నరని అన్నారు. మొత్తం రూ. 236.2 కోట్లతో మాస్టర్ రూపొందించగా – అందులో పలు అంశాలకు కేటాయింపులు:

- గద్దెల అభివృద్ధికి రూ. 58.2 కోట్లు
- గద్దెల వద్ద కళాకృతి పనులకు రూ. 6.8 కోట్లు
- జంపన్న వాగు అభివృద్ధి కోసం రూ. రూ39 కోట్లు.
- భక్తుల అకామిడేషన్ నిమిత్తం రూ. 50 కోట్లు
- రోడ్ల అభివృద్ధి నిమిత్తం రూ. 52.5 కోట్లు
- మిగతావి ఇతరత్రా ఖర్చుల నిమిత్తం వెచ్చించనున్నారు.

# యూరియా కొరత లేకుండా చేయాలి

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర**

**యూరియా కావాలంటూ రహదారిపై బైఠాయించిన బిఆర్ఎస్ నేతలు**





శాయంపేట, సెప్టెంబర్ 3 (తీన్మార్ న్యూస్): యూరియా కొరత లేకుండా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర, రాష్ట్ర సాధకుడు, రైతు నాయకుడు కేసీఆర్ పై సీబీఐ విచారణకు ఆదేశాలు సిగ్గుచేటు. పీసీ ఘోష్ కమిషన్ ఒక్క చెత్త కమిషన్. యూరియా కోసం రైతన్నలు తిప్పలు పడుతుంటే, కాళేశ్వరం పై అసెంబ్లీలో చర్చలు పెట్టి కక్ష పూరిత రాజకీయం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మందారిపేట జాతీయ రహదారి పై బైఠాయించి రైతులకు యూరియా కొరత లేకుండా చేయాలని అదే విధంగా ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అనతి కాలంలోనే నిర్మించి భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణ రాష్ట్రంగా మార్చిన కేసీఆర్ గారిపై వేసిన సిబిఐ విచారణను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ రైతులు యూరియా దొరకక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విదంగా మొన్న అకాల వర్షాలకు ఎంతోమంది తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, పంట పొలాలు మునిగినయి తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారు. మొన్న ప్రత్యేక శాసనసభ నడిపించడం జరిగింది. ఈ సభలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు, బాధల గురించి చర్చించి వాటికి ఏమైనా పరిష్కారం ఇస్తారేమోనని అనుకున్నాం. కానీ ఏం చేసిండు రేవంత్ రెడ్డి తెలంగాణ జీవనధార రైతులకు సంజీవనిలాంటి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రైతులకు నీళ్ళు ఇచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని వరి పండించే రాష్ట్రాల్లో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిపి, తెలంగాణ రాష్ట్రం కొరకు ఉద్యమాలకు శ్రీకారం చుట్టి, తన పదవులను పక్కకు పెట్టి తెలంగాణ కొరకు పోరాటం చేసి తెలంగాణ సాధించి, పదేండ్లు ముఖ్యమంత్రిగా ఉండి,తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి రైతులకు కరెంట్ కష్టాలు లేకుండా,యూరియా కష్టం లేకుండా,రైతుకు పెట్టుబడి సాయం ఇచ్చి, రైతుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఈ రకంగా రైతు సంక్షేమం కొరకు పాటుపడిన రైతు నాయకుడు కేసీఆర్ మీద కుట్ర పూరితంగా అధికారం లోకి రాగానే కేసీఆర్ ఇమేజ్ డ్యామేజ్ చేసేవిధంగా మొన్న శాసనసభ సమావేశం పెట్టి ఒక్క ఘోష్ కమీషన్ వేసి, ఒక్క చెత్త కమీషన్ ఇచ్చినట్టువంటి ఏకపక్షం అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని ముందుకు పోతుంటే,అది చాలదు అన్నట్టు సిబిఐ ఎంక్వయిరీ చేయాలని చెప్పడం చాలా దుర్మాగం అని అన్నారు. బిజెపి జేబు సంస్థలకు కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టు ను ఇవ్వడం అంటే రేవంత్ రెడ్డి,మోడీ ఇద్దరు కలిసి కేసీఆర్ ఇమేజ్ తగ్గేలా చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తూ. రైతులకు యూరియా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రేవంత్ రెడ్డి కేసీఆర్ కి బేషరతుగా క్షమాపణ చెప్పి సిబిఐ విచారణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని యూరియా సరఫరా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డితో మహిళా రైతులు కన్నీళ్లు పెట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క పరిపాలనలో వారు పడుతున్న బాధల గోడు వెళ్లబోసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంటనే మండల అగ్రికల్చర్ అధికారితో ఫోన్లో మాట్లాడి ఒక్క సిస్టమ్ ప్రకారంగా ఏ గ్రామంలోని రైతులకు అదే గ్రామంలో ఒక్క పద్ధతి ప్రకారంగా టోకెన్ సిస్టమ్ పెట్టి యూరియా సరఫరా చేయాలని తెలుపుతూ, రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని హెచ్చరించారు. కావాలయ్య యూరియా రావాలయ్య కేసిఆర్ అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మిన్నంటేలా నినాదలు చేసిన బిఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో శాయంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల నిరీక్షణ





కొత్తపల్లి గోరి, సెప్టెంబర్ 3 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో గత మూడు రోజుల నుండి యూరియా కొరకై రైతులు అధిక సంఖ్యలో బారులు తీరడం జరిగింది. మండలంలోని రైతులు ఉదయాన్నే చుట్టుపక్క గ్రామాల రైతులు తమ వెంట టిఫిన్ బాక్స్ లతో యురియా కోసం క్యూలో నిలబడడం జరిగింది. ఏకంగా ఒక మహిళా రైతు యూరియా బస్తాల కోసం వచ్చి ఆ యొక్క షాపు ముందట సేదతీరడం చూసి పాత రోజులు వచ్చినాయని రైతులు వాపోతున్నారు. గత మూడు రోజుల నుండి యూరియా కొరత ఉండటం వలన ఒక్కసారిగా మండలంలోని రైతులు సొసైటీ దగ్గరికి భారీగా చేరుకోవడంతో చాకచక్యంగా పోలీసు యంత్రాంగం తక్షణమే బందోబస్తు నిర్వహించి ఎలాంటి సంఘటనలు జరగకుండా, స్థానిక ఎస్సై దివ్య సాకపురం పర్యవేక్షించారు.

# పట్టు వస్త్రాల వ్యాపారాల నిర్వహణకు చర్యలు తీసుకుంటాం

**సాన్ ఫ్రాన్సిస్కో, బ్రునై దౌత్య కార్యాలయాల అధికారులు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): టస్సార్ పట్టు వస్త్రాలు వ్యాపారాల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని సాన్ ఫ్రాన్సిస్కో, బ్రునై దౌత్య కార్యాలయాల అధికారులు శ్రీకర్ కె రెడ్డి, రాము అబ్బగాని తెలిపారు. బుధవారం మహాదేవపూర్ మండలం, టస్సార్ కాలనీలో పట్టు వస్త్రాలు నేస్తున్న నేత కుటుంబాలలో ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టస్సార్ పట్టు వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హైదరాబాద్ శిల్పారామంలో పట్టు వస్త్రాలు విక్రయానికి అనువుగా స్టాల్‌ను ఏర్పాటు చేపించినట్లు తెలిపారు. పట్టు వస్త్రాలను ఆన్లైన్ ద్వారా విక్రయించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ నేస్తున్న పట్టు వస్త్రాలను టెస్కోకు ద్వారా విక్రయాలకు ఆవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టు గుడ్లు నుండి దారం తీస్తున్న తీరును, వస్త్రాలు నేస్తున్న విధానాన్ని ఎంతో ఆసక్తిగా వీక్షించి అభినందించారు. వ్యాపారం ఎలా ఉంటుందని గొర్రె బాబును అడిగి తెలుసుకున్నారు. పట్టు వస్త్రాలకు మంచి డిమాండ్ ఉన్నదని అన్ని సమస్యలు అదిగమిస్తూ అవకాశాలను అందిపుచ్చుకుని వ్యాపార వేత్తలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు.

# సైన్స్ ల్యాబ్‌తో సృజనాత్మకత ప్రోత్సాహం

**స్వీయ నిర్దేశిత అభ్యాసం : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): సైన్స్ ల్యాబ్ లు విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహిస్తాయని అలాగే వారి సొంత ఆలోచనలను రూపొందించుకోవడంలో సైన్స్ ల్యాబ్ లు సహాయపడుతయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. అమెరికన్ ఇండియా ఫౌండేషన్,అట్లాసియాన్ NGOలు ముందుకు వచ్చి 15 లక్షల ఖర్చు తో పెంబర్తి లోని జడ్పీ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ లను NGO ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతు ఈరోజుల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ కి ఎక్కువ ప్రాధాన్యం ఉందని విద్యార్థులు ఆ దిశగా ప్రత్యేక దృష్టి పెట్టి.. దాని మీద పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటే భవిష్యత్తులో కొత్త కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టవచ్చున్నారు. ఈ ల్యాబ్ లను సద్వినియోగం చేసుకోవాలని రోజూ రోజూ కు అవగాహనను పెంచుకోవాలని జిల్లా లో పెంబర్తి జడ్పీ హై స్కూల్ ఒక మాడల్ స్కూల్ గా రూపుదిద్దుకోవాలన్నారు. విద్యార్థులు శాస్త్రీయ వాస్తవాలుతోలాగే సిద్ధాంతాలను నేర్చుకోవడంతో పాటు వివరించడానికి సైన్స్ ల్యాబ్ చాలా అవసరమన్నారు విద్యార్థులకు వారి స్వంత ఆలోచనలను రూపొందించుకోవడానికి వాటిని వాస్తవ ప్రపంచంలో ఆచరణీయంగా మార్చడానికి సైన్స్ ల్యాబ్ లు అవకాశాలను అందిస్తుందన్నారు. ఒక విద్యార్థి మనస్సులో ఏదైనా ఆలోచన ఉంటే, వారు దానిని ప్రయోగశాలలో సరైన పద్ధతిలో అమలు చేయడానికి ప్రయత్నిస్తరన్నారు. విద్యార్థులు తమ స్వంత అభ్యాసాన్ని నిర్దేశించుకోవడానికి సైన్స్ ల్యాబ్ లు దోహదపడతాయని ప్రయోగాల నుండి నేర్చుకునే సమాచారాన్ని భవిష్యత్ అధ్యయనాలు లేదా ప్రాజెక్టులలో ఉపయోగించవచ్చున్నారు. 3డి ప్రింటర్, టెలిస్కోప్, డ్రోన్, రోబోటిక్, కోడింగ్, రాకెట్, స్పెస్ సైన్స్ తదితర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా అందించేందుకు వీలుగా

రెండు రూమ్ లో ఏర్పాటు చేసినా ఈ సైన్స్ ల్యాబ్ లలో.. సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మ్యాథమెటిక్స్ ల్యాబ్, టీచర్స్ కార్నర్ ల్యాబ్ లు ఉన్నాయని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా తమ నాలెడ్జి ను మరింత పెంపొందించుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అమెరికా ఇండియా ఫౌండేషన్ తెలంగాణ ప్రతినిధి రమేష్, అట్లాస్ ప్రతినిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాణి, AMO శ్రీనివాస్, MEO శంకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమ అనంతరం కలెక్టర్ పెంబర్తి లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాలని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. నిర్మాణం ఎప్పుడు ప్రారంభించారు. ఇసుక, మొరం ఏమైన సమస్య లు ఉన్నాయా అని అడిగి త్వరత్వరగా నిర్మాణం పూర్తి చేసుకుంటే ప్రభుత్వం నగదును అకౌంట్ లోకి జమ చేస్తుందన్నారు.

# పాఠశాలల మరమ్మత్తులపై సమీక్ష



వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన యుడైస్ లో పేర్కొన్న పాఠశాలల మరమ్మత్తులకై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రధానోపాధ్యాయులు పాఠశాలల స్థితిగతులను యుడైస్ పోర్టల్ ద్వారా ఆన్లైన్లో అప్లోడ్ చేసిన మరమ్మత్తులలో ఎలక్ట్రిక్, డ్రింకింగ్ వాటర్ మరియు టాయిలెట్ మరమ్మతులు వాటి స్థితిగతులను సంబంధిత ఎంపీడీవోలు తనిఖీ నిర్వహించి నివేదికల ఆధారంగా పాఠశాలల మరమ్మతులు చేయించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత ఎంపీడీవోను ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, వివిధ మండలాల ఎంఈఓ లు, మరియు ఎంపీడీవోలు, సెక్టోరల్ అధికారులు విజయ్ కుమార్, సుజన్ తేజ, శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టండి

**అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్**



జనగామ జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): బుధవారం నెల్లుట్ల గ్రామ పరిధిలోని చెరువు వద్ద ఏర్పాటు చేస్తున్న వినాయక నిమజ్జనం ఏర్పాట్ల నిర్వహణ పనులను పరిశీలించారు. ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట జనగామ రెవెన్యూ డివిషనల్ అధికారి గోపిరామ్ , మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, జనగాం తహసీల్దార్ హుస్సేన్ , ఇంజనీరింగ్ అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5 వ తేదీన జీపీఓలకు నియామకపత్రాలు జారీ

**సీసీఎల్ఏ లోకేష్ కుమార్**

**మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలి**

**అభ్యర్థుల తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలి**

**హాజరైన కలెక్టర్ స్నేహ శబరీష్**




హనుమకొండ జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): జీపీఓ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు సీసీఎల్ఏ లోకేష్ కుమార్ వెల్లడించారు. జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ స్నేహ శబరిష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ లోకేష్ కుమార్ మాట్లాడారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు.వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

**తగిన అన్ని ఏర్పాట్లు చేయాలి**

జిల్లా నుంచి జీపీఓ పరీక్ష రాసి 107 మంది ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడించారు. అభ్యర్థులను ఈ నెల 5 వ తేదీన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి తరలించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ను నోడల్ ఆఫీసర్ గా నియమించామని తెలిపారు. హైదరాబాద్ తరలివెళ్లే అభ్యర్థులకు కావల్సిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఏ.ఓ. గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించిన ప్రైవేటు ఆసుపత్రులకు అనుమతి

**డాక్టర్ సత్య శారద కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్**




వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): వరంగల్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ సమావేశమునకు డాక్టర్ సత్య శారద కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది కలెక్టర్ వరంగల్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల వారు సమర్పించిన అన్ని డాక్యుమెంట్లను పరిశీలించి అట్టి డాక్యుమెంటులలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారము సబ్మిట్ చేసిన ప్రైవేటు ఆసుపత్రులకు అనుమతి మంజూరు చేయడం జరిగినది . కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు సరియైన పత్రములు సబ్మిట్ చేయనందువలన వాటిని రిజెక్ట్ చేస్తూ తిరిగి రీ సబ్మిట్ చేయాలని ఆదేశించడం జరిగినది. ప్రైవేటు ఆసుపత్రులు క్లినిక్లు పాలీ క్లినిక్లు ల్యాబ్లు ఫిజియోథెరపీ సెంటర్లు కంటి పరీక్ష కేంద్రాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అలాగే జిల్లాలోని ఆయుర్వేద యునాని హెూమియో సిద్ధ యోగ నేచురోపతి వంటి ఆసుపత్రులు కూడా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారము రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో వారిపై పెనాల్టీ విధిస్తూ అట్టి హాస్పిటలను సీజ్ చేయడం జరుగును అని హెచ్చరించినారు. ప్రతి గర్భిణీ స్త్రీ కి ఆమె బంధువులకు గర్భిణీ స్త్రీ సాధారణ ప్రసవం జరిగినట్టు అవగాహన కల్పించాలని తప్పని పరిస్థితిలో సీ సెక్షన్ ఆపరేషన్లు మాత్రమే చేయాలని తెలిపినారు. అధిక సీ సెక్షన్లు ఆపరేషన్ చేసిన హాస్పిటల్లో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం నిర్వహించని హాస్పిటల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తన బృందంతో నిరంతరం తనిఖీలు చేయాలని అట్టి వారి పైన కేసులు నమోదు చేయాలని ఆదేశించినారు. జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిర్వహించు హాస్పిటల్స్ ఏ ఆర్ టి సెంటర్స్ సరోగసి సెంటర్స్ నిర్వహిస్తున్న నిర్వాహకులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారము నిర్వహించి తగిన నివేదికలు ప్రతినెల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని ఆదేశించినారు.

ఎవరైనా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లయితే చేయడానికి ప్రోత్సహించినట్లయితే అట్టి వారిని గుర్తించి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపినారు. పి సి పి ఎన్ డి టి యాక్ట్ లోని ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉండాలని సూచించినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు కలెక్టర్ ఆదేశాలను అమలు చేస్తామని ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శంకర్ లింగం, శ్రీధర్ రెడ్డి, పోలీస్ కమిషనరేట్, వరంగల్ నుండి లచ్చయ్య, విల్సన్, IMA సభ్యులు Dr అజిత్ అహ్మద్, Dr నరేష్ కుమార్ పాల్గొన్నారు.

# ఈ నెల 5న జీపీఓలకు నియామకపత్రాలు జారీ

**సీసీఎల్ఏ, రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ**

**అభ్యర్థుల తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలి**



వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సిసిఎల్ఏ మరియు రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ సూచించారు. బుధవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఈ వీసీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైటెక్స్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు.వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాకు సంబందించి 165 మంది గ్రామ పరిపాలనాధికా రులుగా నియామక పత్రాలు తీసుకోనున్నారని ఇందుకు తగ్గ పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తు తగు చర్యలు తీసుకొంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విసిలో డి ఆర్ వో విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**మోడల్ స్కూలులో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కావాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): ములుకనూరులోని మోడల్ స్కూల్ సమీపంలో గ్రామంలోని మురుగు కాలువల ద్వారా వచ్చే మురుగునీరు, వర్షపు నీరు నిల్వ కారణంగా సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఇంకుడు గుంతల నిర్మాణాలను త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని మోడల్ స్కూల్ సమీపంలో ఇటీవల మంజూరై ఉన్న ఇంకుడు గుంతలను నిర్మించనున్న స్థలాన్ని, మోడల్ స్కూల్లో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను, పలువురు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లను, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ సమీపంలో గ్రామంలో నుండి వచ్చే మురుగునీరు, వర్షపు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని ఇటీవల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించగా వారి ఆదేశాల మేరకు ఆ ప్రాంతంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి పనులను మంజూరు చేయగా ఇంకుడు గుంతల నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇబ్బందికరంగా ఉన్న ముళ్ళ కంపలను తొలగించాలన్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా ఇంకుడు గుంతల నిర్మాణ పనులను వెంటనే మొదలుపెట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మోడల్ స్కూలులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామానికి చెందిన లబ్ధిదారుతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి సామగ్రి వివరాలు, బిల్లులు ఎంతవరకు వచ్చాయని కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అక్షయపాత్ర నుండి వస్తున్న భోజనం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడి కేంద్రానికి వస్తున్న చిన్నారుల సంఖ్యతో పాటు భోజనం ఎలా ఉంటుందని, సమయానికి వస్తుందా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారాం, డీఈ శిరీష, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి, మెహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వేంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య,కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగామయి తదితరులు ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ముందుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బచ్చల నరసమ్మ, రమణల గృహాలను ప్రారంభించి వారితో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం సభలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్వంత గృహం కల్పించేందుకు ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తోందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 2 లక్షల 5 వేల 297 ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతోందని వివరించారు. ఇప్పటికే 1 లక్ష 5 వేల లబ్ధిదారుల ఖాతాలలో నేరుగా ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయాన్ని జమ చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులకు మొత్తం రూ. 5 లక్షలు నాలుగు విడతల్లో మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో వైఎస్ఆర్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహాలు మంజూరైన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ తర్వాత పది సంవత్సరాల పాటు ఆగిపోయిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ పునరుద్ధరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల కోసం సన్నబియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. నూతన గృహప్రవేశాల సందర్భంగా గ్రామంలో అడుగుపెట్టగానే చిరు జల్లులు కురవడం దేవుని ఆశీర్వాదాలుగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. బెండలపాడు గ్రామానికి మొత్తం 312 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి. గౌతమ్ ఐఏఎస్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాహుల్, ట్రైనింగ్ కలెక్టర్ సౌరభ్ శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి లబ్ధిదారులతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.



# ఈ నెల 5న జీపీఓలకు నియామకపత్రాలు జారీ

**సీసీఎల్ఏ లోకేష్ కుమార్**

**అభ్యర్థుల తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలి**



జనగామ జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ సూచించారు. బుధవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని విసి హాల్ నుండి అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఈ వీసీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5వ తేదీన హైటెక్స్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు.వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లాకి సంబందించి 117 మంది గ్రామ పరిపాలనాధికారులుగా నియామక పత్రాలు తీసుకోనున్నారని ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు

# సన్నబియ్యం సరఫరా సాఫీగా జరగాలి

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): జనగామలోని రేషన్ షాప్ నంబర్ 18 డీలర్ దాసి సరూప, షాప్ నంబర్ 7 డీలర్ ఆకుల బాలనీల రేషన్ షాపులను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బియ్యం సరఫరా విషయాలు, బియ్యం క్వాలిటీ గురించి తెలుసుకొ న్నారు. కొత్తగా వచ్చిన రేషన్ కార్డుదారులు సన్న బియ్యం పొందాలని తెలియజేసారు. జిల్లాలోని రేషన్ డీలర్లు అందరూ ప్రభుత్వ నియమ నిబంధనల కు అనుగుణంగా సమయపాలన పాటిస్తూ రేషన్ షాపులు సకాలంలో తెరిచి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సన్న బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, డి టి సి ఎస్ ఈ శ్రీనివాస్ పాల్గొన్నారు




# యువ ఆపదమిత్ర శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి

**ఆపత్కాలంలో సామాజిక బాధ్యతతో బాధితులకు అండగా నిలబడండి**

**చింతల అన్వేష్ డిప్యూటీ డైరెక్టర్ మై భారత్, మేర యువ భారత్**



హనుమకొండ జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ మరియు మేరా యువ భారత్ వారి ఆధ్వర్యంలో యువ ఆపదమిత్ర కార్యక్రమంలో భాగంగా సామాజిక స్పృహ కల్గిన యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లుగా మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్, వరంగల్. చింతల అన్వేష్ ఓ ప్రకటనలో తెలిపారు. సమాజం వరదలు, కరువు, భూకంపాలు, కరోనా వంటి విపత్కర సమయంలో ఆపత్కాలంలో ఉన్నప్పుడు సహాయక చర్యలు చేపట్టడానికి భద్రతా దళాలకు అండగా ఉండటానికి యువతను సుశిక్షితులను చేసే అద్భుతమైన కార్యక్రమం ఇదని వెల్లడించారు. వారం రోజుల పాటు హన్మకొండ, వరంగల్ లో జరిగే ఈ శిక్షణ శిభిరం అన్ని ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని, ఆపత్కాలంలో ఉపయోగకరంగా ఉండే ఒక ఎమర్జెన్సీ కిట్ తో పాటు, శిక్షణ పొందినట్లు ప్రభుత్వ సర్టిఫికెట్ కూడా ఇస్తుంది.

**దరఖాస్తు చేసుకోవాల్సిన వారి అర్హతలు:-**

1. ప్రభుత్వం జారీచేసిన అడ్రెస్స్ ప్రూఫ్ లో వరంగల్ , హన్మకొండ జిల్లాలకు చెందిన వారై ఉండాలి.
2. వయస్సు 18 - 40 ఏళ్ల మధ్యలో ఉండాలి.
3. విద్యార్హత కనీసం 7 వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి.
4. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలి.
5. దరఖాస్తుకు ఈ నెల 6 చివరి తేది.

గ్రామాల్లోని యువత, విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు పెద్దఎత్తున నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పూర్తి వివరాల కోసం హన్మకొండ బస్ స్టాండ్ సమీపంలోని మై భారత్ కార్యాలయంలో ( నెహ్రూ యువకేంద్రం) సంప్రదించగలరు.

ఫోన్: 0870- 2958776

# వినాయక నిమజ్జనానికి భద్రతా ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, రాచకొండ సీపీ సుధీర్ బాబు, అదనపు సిపి విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ వి రంగనాథ్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్ డేవిడ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి లతో కలిసి బాలాపూర్ గణేష్ నిమజ్జన శోభాయాత్ర జరిగే రూట్ మ్యాప్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. శోభాయాత్ర మార్గంలో కీలకమైన బాలా పూర్, చార్మినార్ సర్కిల్, మోజమ్ జాహి మార్కెట్, తెలుగు తల్లి ఫ్లై ఓవర్ ఊరేగింపు మార్గాలను పరిశీలించి విగ్రహాలను తీసుకెళ్లే వాహనాలు, వాటి ఎత్తు ఆధారంగా పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు. నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజా వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నగరంలో విగ్రహాల ఊరేగింపులు, పోలీసు బందోబస్తు, వ్యర్థాల తొలగింపు, నిరంతర విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, అత్యవసర వైద్యసేవలు తదితర అంశాల పై అధికారులు తో మార్గమధ్యంలో ఆగుతూ చర్చించి వివిధ శాఖల ద్వారా చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి సూచనలు, సలహాలు అందించారు. అనంతరం సివి ఆనంద్ మాట్లాడుతూ నగరంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతవరణంలో జరిగేలా సుమారు 30 వేల మంది పోలీస్ సిబ్బంది భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఖైరతాబాద్, బాలాపూర్ విఘ్నేశ్వరుల శోభాయాత్ర సకాలంలో పూర్తి అయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. అలాగే సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి అయ్యేలా చూస్తామని అన్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 20 ప్రధాన లేక్ లతోపాటు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 72 కృత్రిమ కొలనులలో నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేశామన్నారు. నగరంలోని అన్ని ప్రధాన లేక్ లలో 134 స్థిర క్రేన్ లు, 259 మొబైల్ క్రేన్ లు ఏర్పాటు చేశామన్నారు. 56,187 టెంపరరీ లైట్లు ఏర్పాటు చేశామన్నారు.

హైడ్రా, పర్యాటకశాఖ సమన్వయంతో హుస్సేన్ సాగర్ లో 9 బోట్లను, డీఆర్ఎఫ్ టీం లను, 200 గత ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామన్నారు. పోలీసు సహకారంతో 13 కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేశామన్నారు. ప్రధాన ఊరేగింపు మార్గంలో గణేష్ విగ్రహాల నిమజ్జన ఊరేగింపు సజావుగా జరిగేందుకు 160 గణేష్ యాక్షన్ టీం లను డిప్లాయ్ చేశామన్నారు. అలాగే వేడుకల్లో పారిశుధ్యత కు పెద్దపీట వేసేలా 14,486 మంది శానిటేషన్ వర్కర్స్ ను మూడు షిఫ్టులలో రోజుకు 24 గంటలు పని చేస్తున్నారని కమిషనర్ తెలిపారు. ఈ నెల 2 వ తేదీ వరకు నగర వ్యాప్తంగా 1,21,905 గణేష్ ప్రతిమల నిమజ్జనం జరిగిందని 6 వ తేదీన సుమారు 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని అంచనా వేస్తున్నట్లు కమిషనర్ ఆర్ వి కర్ణన్ వివరించారు. ఆ దిశగా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ శాఖల వారిగా చేపట్టిన ఏర్పాట్లను సమీక్షిస్తూ, హైదరాబాద్ జిల్లాలో సంబంధిత శాఖలను సమన్వయపరుస్తూ గణేష్ నిమజ్జనం సజావుగా జరిగేలా చూస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యలు ప్రత్యేక దృష్టి పెట్టామని అలాగే ఒక ప్రణాళిక ప్రకారం జిహెచ్ఎంసి జిల్లా అధికారులు సమన్వయంతో కలిసి పని చేస్తున్నారని నిమజ్జన శోభా యాత్రకు భక్తులు, ప్రజలు పూర్తిగా సహకరించాలని అన్నారు. బాలాపూర్ గణేష్ నిమజ్జనం శోభాయాత్ర మార్గంను పరిశీలించే ముందు అధికారుల బృందం బాలాపూర్ గణేష్ ను దర్శించుకున్నారు. వీరికి బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్ రెడ్డి, కమిటీ సభ్యులు స్వాగతం పలికి స్వామి వారి కండువ, ప్రసాదం అందజేశారు.

**బాలాపూర్ గణేష్ రూట్ మ్యాప్**

కట్ట మైసమ్మ దేవాలయం → కేశవగిరి → చంద్రాయణగుట్ట ఎక్స్ రోడ్ → మహబూబ్ నగర్ ఎక్స్ రోడ్ → ఇంజన్ బౌలి → అలియాబాద్ → నాగుల్చింత జంక్షన్ → హిమ్మత్‌పురా → చార్మినార్ → మదీనా ఎక్స్ రోడ్ → అఫ్జల్ గుంజ్ →ఎంజే మార్కెట్ → అబిడ్స్జీపీఓ →బీజేఆర్ విగ్రహం→ బషీర్‌బాగ్ చౌరస్తా → లిబర్టీ → అంబేద్కర్ విగ్రహం →హుస్సేన్ సాగర్ (ట్యాంక్ బండ్)

**ఖైరతాబాద్ గణేష్ రూట్ మ్యాప్**

బడా గణేష్ → పాత పిఎస్ సైఫాబాద్ → ఇక్బాల్ మినార్ →తెలుగు తల్లి → అంబేద్కర్ విగ్రహం → హుస్సేన్ సాగర్ (ట్యాంక్ బండ్)



# అమాంతం బరువు తగ్గిన రోహిత్‌శర్మ

భారత క్రికెట్ జట్టుకు అద్భుతమైన కెప్టెన్‌లలో రోహిత్ శర్మ ఒకరు. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు చిరస్మరణీయ విజయాలు అందించి సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ గుర్తింపు పొందాడు. టీ20, టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన హిట్‌మ్యాన్ 2027 ప్రపంచకప్ వరకు వన్డే క్రికెట్‌లో కొనసాగాలని భావిస్తున్నాడు. అనంతరం క్రికెట్ నుంచి వైదొలగాలననే ప్రణాళికలో రోహిత్ ఉన్నాడు. అతడి క్రికెట్ పక్కనపెడితే రోహిత్ శర్మ బరువు తగ్గాడనే వార్త వైరల్‌గా మారింది. ఏకంగా 20 కిలోల బరువు తగ్గాడని.. స్లిమ్ అయ్యాడని చర్చ జరుగుతోంది. కొంతకాలంగా రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై చర్చ జరుగుతోంది. రోహిత్ ఫిట్‌గా లేడని.. ప్రదర్శన పేలవంగా ఉందని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్ తర్వాత విరాట్, రోహిత్‌లను వన్డే జట్టు నుంచి తప్పించేందుకు బీసీసీఐ యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2027 ప్రపంచకప్ టోర్నీకి శుభ్‌మన్ గిల్ సారథ్యంలో జట్టు వెళ్తుందనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఫిట్‌నెస్ లేని రోహిత్ శర్మతో ఐసీసీ వన్డే ట్రోఫీ కష్టమనే అభిప్రాయం నేపథ్యంలో హిట్‌మ్యాన్ తన ఫిట్‌నెస్‌పై దృష్టి సారించారని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.2024 శ్రీలంక వన్డే సిరీస్ పూర్తి చేయడానికి ముందు రోహిత్ శర్మ తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాడు. రోహిత్ శర్మ తన శరీరాన్ని తిరిగి ఫిట్‌గా మార్చుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాడని తెలుస్తోంది. ఇటీవల మాజీ కోచ్ అభిషేక్ శర్మతో కలిసి బెంగళూరులోని ఎన్‌సీఏలో జరిగిన ఫిట్‌నెస్ పరీక్షలో రోహిత్ శర్మ పాల్గొని ఉత్తీర్ణుడయ్యాడు. ఇప్పుడు అతను పూర్తి ఫిట్‌నెస్‌ను తిరిగి పొందాడనే వార్త అతడి అభిమానులను సంతోషపరుస్తోంది. ఈ క్రమంలో రోహిత్ శర్మ దాదాపు 20 కిలోల బరువు తగ్గాడని తెలుస్తోంది. 95 కిలోల నుంచి 75 కిలోలకు చేరాడని సమాచారం. ఇటీవల రోహిత్ శర్మ బయట కనిపించిన వీడియో వైరల్ గా మారింది.


# సీఎస్‌కే ఛైర్మెన్‌గా ఎన్ శ్రీనివాసన్

ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు చెన్నై సూపర్ కింగ్స్‌కు గుడ్ న్యూస్. మాజీ బీసీసీఐ, ఐసీసీ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాసన్ తిరిగిన సీఎస్‌కే ఛైర్మెన్‌గా నియమితులయ్యారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో పేలవ ప్రదర్శన కనబర్చిన సీఎస్‌కే.. శ్రీనివాసన్ నియామకం బూస్ట్ ఇవ్వనుంది. క్రికెట్ పరిపాలన అధ్యక్షుడిగా శ్రీనివాసన్‌కు అపారమైన అనుభవం ఉంది. అతని అనుభవం జట్టు తిరిగి పుంజుకునేలా చేయనుంది. గతేడాది డిసెంబర్‌లో సీఎస్‌కే వ్యవస్థాపక కంపెనీ అయిన ఇండియా సిమెంట్స్ తమ వ్యాపారాన్ని అల్ట్రాటెక్‌కు విక్రయించింది. దాంతో శ్రీనివాసన్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు జట్టు డైరెక్టర్ల బోర్డు నుంచి తాత్కలికంగా వైదొలిగారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీనివాసన్‌తో పాటు ఆయన కుమార్తె రూపా గురునాథ్ తిరిగి డైరెక్టర్లుగా నియామకమయ్యారు.తాజాగా 80 ఏళ్ల శ్రీనివాసన్ తిరిగిన సీఎస్‌కే ఛైర్మెన్‌గా నియమితుడయ్యాడని జట్టు వర్గాలు పేర్కొన్నాయి. సీఎస్‌కే జట్టు ఏర్పాటులో శ్రీనివాసన్ కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన జట్టుగా సీఎస్‌కే నిలవడం వెనుక శ్రీనివాసన్ ఉన్నారు. ఇండియా సిమెంట్స్ ఛైర్మెన్‌గా ఉన్నప్పుడు.. జట్టును ప్రత్యక్షంగా నిర్వహించకపోయినా.. పరోక్షంగా మార్గనిర్దేశం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. 2011లో బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. ప్రపంచ క్రికెట్‌లోనే అత్యంత ప్రభావవంతమైన వ్యక్తుల్లో ఒకరిగా నిలిచాడు. కానీ 2013లో ఐపీఎల్ స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం కారణంగా ఆయన పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఫలితంగా సీఎస్‌కే రెండేళ్ల పాటు నిషేధం ఎదుర్కొంది.శ్రీనివాసన్ ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టారని సీఎస్‌కే విశ్వనాథన్ మీడియాకు తెలిపారు. 'శ్రీనివాసన్ తిరిగి జట్టులోకి రావడం సీఎస్‌కేకు గొప్ప వరం లాంటిది. ఆయన అత్యుత్తమమైన నిర్వాహకుడు. శ్రీనివాసన్ పునరాగమనం పట్ల చాలా సంతోషంగా ఉన్నాను. ఆయన జట్టుతో ప్రయాణించకున్నా.. సలహాదారు పాత్రలో సేవలు అందిస్తారు. మేము ఆయనతో నిరంతరం సంప్రదింపులు జరుపుతాం. ప్రస్తుతం మేం ఇద్దరం చెన్నైలోనే ఉన్నాం. కాబట్టి రోజువారి వ్యవహారాల్లో ఆయన మాతో సంప్రదింపులు జరుపుతూనే ఉంటారు.'అని విశ్వనాథన్ చెప్పుకొచ్చారు. సీఎస్‌కేసీఎల్ బోర్డు ఛైర్మన్‌గా ఐపీఎల్ 2026తో పాటు సౌతాఫ్రికా 20 లీగ్ వరకు ఫ్రాంచైజీకి చెందిన జట్లను పర్యవేక్షించనున్నారు. ఆయన టీమ్ డైరెక్టర్ గురునాథ్, సీఈఓ విశ్వనాథన్‌తో కలిసి పని చేస్తారు. ఈ బోర్డులో అనుభవజ్ఞులైన సభ్యులు సంజయ్ పటేల్, ఆర్ శ్రీనివాసన్, రాకేష్ సింగ్, పీఎల్ సుబ్రమణియన్, మణికం, జయశ్రీ ఉన్నారు. శ్రీనివాసన్ రీఎంట్రీతో ధోనీ కొనసాగుతాడనే విషయం స్పష్టమవుతోంది.



# సంబరాల్లో విషాదంపై విరాట్ కోహ్లీ ఎమోషనల్ పోస్ట్

క్రికెట్ ఆటకు భారతదేశంలో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ మరెక్కడా లేదని చెప్పవచ్చు! ముఖ్యంగా యువతరం ఎంతో ఇష్టపడే క్రికెట్, జీవితంలో ఒక ఏమోషన్?గా మారిపోయింది. %ఖ్రూా%తో అభిమానం మరింత పెరిగింది. ముఖ్యంగా ఎన్నో ఏళ్ల ఎదురుచూపుల తర్వాత ఒక ఫ్రాంచైజీ ట్రోఫీ గెలిస్తే అది మరింత ప్రత్యేకంగా ఉ ంటుంది. అలాంటి సందర్భం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు 2024లో వచ్చింది. కానీ ఆ విజయ సంబరాలు విషాదంలో ముగిసాయి. కోట్ల మంది ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోతుంటే, చరిత్రలో నిలిచిపోయేలా ఒక దుర్ఘటన చోటుచేసుకుంది. ఇక ఆ ఘటనపై విరాట్ కోహ్లీ తాజాగా ఒక వివరణ ఇవ్వడం వైరల్ అవుతోంది. 2024 జూన్ 4న బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ తొలి ఐపీఎల్ ట్రోఫీ విజయోత్సవం జరిగింది. దాదాపు 2.5 లక్షల మంది అభిమానులు ఒకేచోట గుమికూడారు. ఆనందం, కేరింతలు, పాటలు అన్నీ నడుస్తున్న వేళ ఒక్కసారిగా నియంత్రణ తప్పింది. జనసంద్రంలో గందరగోళం ఏర్పడి తొక్కిసలాట జరిగింది. ఆ క్షణాల్లోనే 11 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయపడ్డారు. ఒక టీమ్ సెలబ్రేషన్స్?తో పండుగ కావాల్సిన సందర్భం విషాద వాతావరణం సృష్టించింది. ఆ రోజు జరిగిన దుర్ఘటనపై విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. నివేదికల ప్రకారం, సరైన అనుమతులు లేకుండా భారీగా ప్రజలను ఆహ్వానించడం, తగిన సెక్యూరిటీ లేకపోవడం ప్రధాన కారణాలుగా తేలింది. సోషల్ మీడియా ద్వారా ఆర్సీబీ విస్తృతంగా ఫ్యాన్స్‌కి ఆహ్వానం పంపినందు వల్లనే జనాలు అధికంగా వచ్చారని అధికారులు చెప్పారు. పోలీసులు కూడా తక్కువ సంఖ్యలో ఉండటం వల్ల గుమికూడిన జనాన్ని కంట్రోల్




చేయలేకపోయారని అంగీకరించారు. ఫలితంగా ఫ్రాంచైజీనే బాధ్యత వహించాలని విమర్శలు వచ్చాయి. ఆర్సీబీలో ప్రధాన ఆటగాడిగా ఉన్న విరాట్ కోహ్లీ, ఆ ఉత్సవాల్లో ముఖ్య పాత్ర పోషించాడు. కానీ ఈ ఘటన తర్వాత ఆయన మనసు బరువెక్కింది. "మన ఫ్రాంచైజీ చరిత్రలో అత్యంత సంతోషకరమైన రోజు విషాదంగా మారింది. ఆ రోజు జీవితంలో మరచిపోలేని బాధ" అని అన్నారు. "ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల కోసం నేను ప్రార్థిస్తున్నాను. వారి నష్టం ఇప్పుడు మన జట్టు కథలో భాగం. ఇక నుంచి జాగ్రత్త, గౌరవం, బాధ్యతతో ముందుకు వెళ్తాం" అని కోహ్లీ అన్న మాటలు అభిమానుల హృదయాలను కదిలించాయి.ఈ విషాదం తర్వాత ఆర్సీబీ ఫ్రాంచైజీ వెంటనే చర్యలు తీసుకుంది. మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించింది. "ఆర్సీబీ కేర్స్" పేరుతో ఒక ఫౌండేషన్‌ను కూడా ప్రారంభించింది. దీని ద్వారా భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసే చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చింది. స్టేడియం అధికారులు, లీగ్ నిర్వాహకులు, పోలీసులు కలిసి భద్రతా మార్గదర్శకాలు కఠినంగా పాటించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని స్పష్టం చేసింది. ఆ రోజు జరిగిన విషాదం ఇంకా అభిమానుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. ఒకవైపు తమ జట్టు విజయంపై గర్వం, మరోవైపు నిరపరాధుల ప్రాణనష్టం పై బాధ. ఇక విరాట్ కోహ్లీ స్పందన, ఆర్సీబీ చర్యలు అభిమానులకు కొంత ఊరటనిచ్చాయి. కానీ ఆ రోజు సంబరాల్లో కలిసిన కన్నీటి జ్ఞాపకం మాత్రం ఎప్పటికీ మరవలేనిది. ఇకనైనా ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఫ్యాన్స్ రిక్వెస్ట్ చేస్తున్నారు.

# బిగ్‌బాష్ లీగ్‌లోకి అశ్విన్ ఎంట్రీ


భారత క్రికెట్‌లో ఇప్పటివరకు ఎంతోమంది లెజెండరీ ప్లేయర్స్ వేర్వేరు ఫార్మాట్లలో తమ ముద్ర వేశారు. కానీ ఐపీఎల్?కి గుడ్‌బై చెప్పిన కొద్ది రోజుల్లోనే మరో అంతర్జాతీయ లీగ్?లో అడుగుపెట్టే అవకాశాలు వస్తే ఎలా ఉంటుంది? ఇదే ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో హాట్ టాపిక్ అయింది. రవిచంద్రన్ అశ్విన్ లాంటి లెజెండరీ బౌలర్ ఐపీఎల్? తర్వాత, భారీ క్రేజ్?తో కొనసాగుతున్న ఒక విదేశీ లీగ్?లో ఆడవచ్చని సమాచారం బయటకు రావడంతో ఆసక్తి మరింత పెరిగింది. ఒకవేళ ఇది నిజమైతే ఇండియన్ క్రికెట్ చరిత్రలో కొత్త కొత్త ట్రెండ్ ప్రారంభం అయినట్లే! ఇది అభిమానుల్లో ఆసక్తి, ఆత్రుతను పెంచుతోంది. అశ్విన్ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది అతని మ్యాజికల్ ఆఫ్ స్పిన్. టెస్ట్ క్రికెట్?తోపాటు, ఐపీఎల్?లోనూ తన ప్రతిభను నిరూపించుకున్న ఈ ఆటగాడు ఎప్పుడూ సరికొత్త ట్రిక్స్?తో ప్రత్యర్థులను కంగారు పెడతాడు. అశ్విన్ 2011 వరల్డ్ కప్ టీమ్?లో కూడా ఉన్నాడు. తరువాతి దశల్లో భారత క్రికెట్?లో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తరఫున తన ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో తన అద్భుత ప్రదర్శనతో ఆయా జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 38 ఏళ్ల వయ-సులో కూడా క్రికెట్ పట్ల చూపుతున్న ప్యాషన్ నిజంగా ప్రేరణాత్మకం. క్రికెట్ వరల్డ్?లో ఐపీఎల్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న టోర్నీ 'బిగ్‌బాష్ లీగ్'. క్రికెట్ ఆస్ట్రేలియా ఈ లీగ్?ను ప్రతీ ఏడాది డిసెంబర్- జనవరిలో నిర్వహిస్తుంది. సాధారణంగా భారత ఆటగాళ్లు విదేశీ లీగుల్లో ఆడటానికి అనుమతి లేదు. అలా ఆడాలి అనుకుంటే పూర్తిస్థాయిలో ఇండియన్ క్రికెట్‌కు దూరం కావ్సల్సిందే. బీసీసీఐ కి సంబంధించిన ఎలాంటి లీగ్స్, టోర్నీలలో ఆడటానికి




వీలుండదు. అయితే అశ్విన్ ఇటీవల ఐపీఎల్ కు రిటైర్మెంట్ ఇచ్చాడు. దీంతో అతనికి ఫారిన్ లీగుల్లో ఆడేందుకు అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఫారిన్ లీగ్? ఫ్రాంచైజీల నుంచి అశ్విన్‌కు ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. రీసెంట్‌గా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ ఇప్పటికే అశ్విన్‌తో సంప్రదింపులు జరిపారని వార్తలు వచ్చాయి. ఆయన మాట్లాడుతూ "అశ్విన్ లాంటి ఛాంపియన్ ఆటగాడు మా బిగ్‌బాష్ లీగ్ కి వస్తే ఆస్ట్రేలియా క్రికెట్?కు లాభం" అని అన్నారు. అతడి అనుభవం, ప్రఖ్యాతి బీబీఎల్ స్థాయి పెంచుతుందని నమ్ముతున్నారు. కానీ సమస్య ఏమిటంటే, ఇప్పటికే ఎక్కువ జట్లు తమ బడ్జెట్?ను పూర్తిస్థాయిలో వినియోగించాయి. అందువల్ల ప్రత్యేక కాంట్రాక్టులు, స్పాన్సర్ ఆధారిత డీల్స్ ద్వారా అశ్విన్‌ను తీసుకోవాలని బోర్డు ప్రయత్నిస్తోంది. ఆటగాడిగా మాత్రమే కాకుండా కోచ్‌గా, క్రికెట్ అనాలిస్ట్‌గా కూడా అశ్విన్ తన భవిష్యత్‌ను నిర్మించుకోవాలని అనుకుంటున్నాడు. ఇప్పటికే తన పాడ్‌కాస్ట్‌ల ద్వారా అభిమానులతో నేరుగా కనెక్ట్ అవుతూ ఉన్నాడు. బీబీఎల్ లాంటి లీగ్‌లో ఆడటం ద్వారా కోచింగ్?లోనూ కొత్త విషయాలు నేర్చుకోవచ్చని, మీడియా రోల్స్ లో కూడా అవకాశాలు వెతుక్కోవచ్చని భావిస్తున్నాడు. ఇది కేవలం ఒక లీగ్?లో ఆడటమే కాకుండా, భవిష్యత్తులో క్రికెట్?లోనే ఓ రోల్ సంపాదించుకోవచ్చు! ఇప్పుడు అభిమానుల మదిలో ఉన్న ప్రధాన ప్రశ్న, అశ్విన్ బీబీఎల్‌లో ఏ జట్టు తరఫున ఆడతాడు మెల్బోర్న్ స్టార్స్ లేదా రెనిగేడ్స్ జట్లు అశ్విన్?ను తీసుకోవచ్చని చెబుతున్నారు. ఇది జరిగితే బీబీఎల్?కు దక్షిణాసియా మార్కెట్?లో మంచి రెస్పాన్స్ ఉ ంటుంది. అతని అడుగులు ఇతర భారత ఆటగాళ్లకు కూడా మార్గం చూపే అవకాశం ఉంది. ఐపీఎల్ తర్వాత కెరీర్ కొనసాగించాలనుకునే వారికి ఇది ప్రేరణగా నిలుస్తుంది. మొత్తంగా చూస్తే, అశ్విన్ బీబీఎల్?లో అడుగు పెడతాడా లేదా అనేది ఇంకా క్లారిటీ రాలేదు. కానీ ఆయన పేరు వినిపించడం కూడా లీగ్‌కు కొత్త ఊపు తీసుకువచ్చింది. ఇది ఒక ఆటగాడి వ్యక్తిగత ప్రయాణం మాత్రమే కాదు, భారత క్రికెట్ భవిష్యత్తులో ఒక కొత్త ట్రెండ్ కూడా కావచ్చు. అశ్విన్ అడుగులు ఇతర ఇండియన్ స్టార్లకు దారి చూపవచ్చు. మరి అతని నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.

## నేరుగా సెమీఫైనల్‌కు అరియానా సబలెంకా


యూఎస్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ నుంచి మార్కెటా వొండ్రోసోవా మోకాలి గాయం కారణంగా తప్పుకోవడంతో డిఫెండింగ్ ఛాంపియన్ అరియానా సబలెంకా నేరుగా సెమీఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్‌లో ఆమె జెస్సికా పెగులాతో తలపడనుంది.ప్రపంచ నంబర్-1, డిఫెండింగ్ ఛాంపియన్ అరియానా సబలెంకా ఒక్క పాయింట్ కూడా సాధించకుండానే యూఎస్ ఓపెన్ సెమీఫైనల్‌కు చేరుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో సబలెంకా ప్రత్యర్థి మార్కెటా వొండ్రోసోవా మోకాలి గాయం కారణంగా మ్యాచ్ నుంచి వైదొలిగింది. సబలెంకా తన యూఎస్ ఓపెన్ టైటిల్‌ను నిలుపుకోవడానికి కొన్ని అడుగుల దూరంలో ఉంది. సెమీఫైనల్లో ఆమె జెస్సికా పెగులాతో తలపడనుంది. గత ఏడాది ఫైనల్‌లో సబలెంకా.. పెగులాను స్ట్రెయిట్ సెట్లలో ఓడించింది.గాయం కారణంగా మ్యాచ్ నుంచి తప్పుకోవడంపై మార్కెటా వొండ్రోసోవా చాలా బాధపడింది. "మోకాలి గాయం కారణంగా క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ నుండి తప్పుకుంటున్నానని ప్రకటించడానికి బాధపడుతున్నాను. నేను కోర్టులోకి వెళ్లడానికి చాలా ప్రయత్నించాను, కానీ వార్మప్‌లో నా మోకాలిలో మళ్లీ నొప్పి వచ్చింది." అని ఆమె తన బాధను వ్యక్తం చేసింది. "వైద్యుడిని సంప్రదించిన తర్వాత గాయాన్ని మరింత పెంచుకునే రిస్క్ తీసుకోకూడదని నేను నిర్ణయించుకున్నాను. ఈ టోర్నమెంట్‌లో నాకు లభించిన మద్దతుకు నేను కృతజ్ఞురాలిని. ఈ మ్యాచ్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నేను క్షమాపణలు చెబుతున్నాను. నేను న్యూయార్క్‌లో చాలా మంచి సమయం గడిపాను. వచ్చే ఏడాది తిరిగి రావడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను." అని మార్కెటా వొండ్రోసోవా తెలిపింది.అరియానా సబలెంకా తన ప్రత్యర్థి గురించి ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక సందేశాన్ని పోస్ట్ చేసింది. "నాకు మార్కెటా పట్ల చాలా బాధగా ఉంది. ఆమె చాలా బాధలను అనుభవించింది. ఆమె అద్భుతమైన టెన్నిస్ ఆడుతోంది. దీనివల్ల ఆమె ఎంత బాధపడి ఉ ంటుందో నాకు తెలుసు. మార్కెటా, జాగ్రత్తగా ఉండు. నువ్వు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను" అని ఆమె రాసింది. జెస్సికా పెగులా క్వార్టర్ ఫైనల్లో బార్బోరా క్రెజిసికోవాను 6-3, 6-3 తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్ 1 గంట 26 నిమిషాలు సాగింది. గత ఏడాది రన్నరప్‌గా నిలిచిన జెస్సికా పెగులా ప్రస్తుతం నాలుగో సీడ్‌లో ఉంది. 31 ఏళ్ల జెస్సికా పెగులా, ఓపెన్ ఎరాలో 30 ఏళ్ల తర్వాత తన మొదటి రెండు గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న రెండో క్రీడాకారిణిగా నిలిచింది. అంతకుముందు 2013లో ఫ్లావియా పెనెట్టా 31 ఏళ్ల వయస్సులో ఈ ఘనత సాధించింది.



# ప్రపంచానికి కెన్యా ప్రకృతి దృశ్యాలు

## రాజమౌళి సినిమాపై ఆ దేశ మంత్రి వ్యాఖ్య

మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఎస్ఎస్ఎంబి29' (వర్కింగ్ -టైటిల్). భారీ బడ్జెట్‌తో ఈ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. అదే స్థాయిలో విడుదల చేసేందుకు రాజమౌళి ప్లాన్ చేశారు. కెన్యాలో షూటింగ్ చేస్తున్న సందర్భంగా.. ఆ దేశ మంత్రి ముసాలియా ముదావాదిని మూవీ టీమ్ మర్యాదపూర్వకంగా కలిసింది. భేటీ అనంతరం ముఖ్యాంశాలను సోషల్ మీడియాలో అక్కడి మంత్రి పోస్టు చేశారు. రెండు దశాబ్దాలుగా రాజమౌళి సినీ ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. చాలా శక్తిమంతమైన కథనాలను, విజువల్స్‌ను, లోతైన సాంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడంలో ఆయన ఎంతో ప్రసిద్ధి చెందారు. తూర్పు ఆఫ్రికా అంతటా పర్యటించిన అనంతరం 120 మందితో కూడిన రాజమౌళి టీమ్ కెన్యాను ఎంచుకుంది. మసాయి మరా మైదానాల నుంచి మొదలు సుందరమైన నైవాషా, ఐకానిక్ అంబోసెలి వంటి ప్రాంతాలు ఆసియాలోనే అతిపెద్ద చలనచిత్రంగా తెరకెక్కుతున్న మూవీలో భాగం కాబోతున్నాయి. 120 దేశాల్లో ఈ మూవీని విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల మందికిపైనే చేరువయ్యే అవకాశం ఉంది. కెన్యాలో షూటింగ్ చేయడం ఒకమైలురాయిగా నిలిచిపోతుంది. ప్రపంచ వేదికపై మా దేశ అందాలను, ఆతిథ్యాన్ని, సుందర దృశ్యాలను చూపడంలో ఈ సినిమా శక్తిమంతంగా పనిచేయనుంది. ఎస్ఎస్ఎంబీ 29 చిత్రంతో కెన్యా తన చరిత్రను ప్రపంచంతో పంచుకోవడానికి సిద్ధంగా ఉంది. ఈ విషయంలో గర్వంగా ఉంది అని ముసాలియా ముదావాది పేర్కొన్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు-, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నట్లు- ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఈ చిత్రంతో ఆవిష్కరించనున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.




## మెస్మరైజ్ చేస్తున్న బాలయ్య బ్యూటీ!

ప్రస్తుతం సినీ సెలబ్రిటీలు ఎక్కువగా సోషల్ మీడియాను ఫాలో అవుతున్నారు. అందులో భాగంగానే అకేషన్ ఏదైనా సరే అందుకు సంబంధించిన ఫోటోలను అభిమానులతో పంచుకుంటున్నారు. ఇంకొంతమంది ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి గ్లామర్ ఫోటోలను షేర్ చేయడమే కాకుండా.. చిత్రవిచిత్రమైన దుస్తులు ధరిస్తూ అలరిస్తున్నారు. ఇంకొంతమంది అందాలు ఆరబోసేలా ఫోటోలు షేర్ చేస్తే.. మరికొంతమంది సాంప్రదాయంగా కనిపించి అబ్బురపరు-స్తున్నారు. ఇప్పుడు ఆ జాబితాలోకి బాలయ్య బ్యూటీ ప్రగ్య జైశ్వాల్ కూడా వచ్చి చేరింది. ఇంస్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలను ఈ ముద్దుగుమ్మ షేర్ చేసుకుంది. అందులో తన అవుట్ ఫిట్ తో అందరినీ ఆకట్టుకుంది అని చెప్పవచ్చు.

అసలు విషయంలోకి వెళ్తే.. ప్రముఖ నటి, మోడల్ అంజనా బోహ్రా ప్రత్యేకంగా డిజైన్ చేసిన పింక్ కలర్ లెహంగా సెట్ ను ప్రగ్యా జైశ్వాల్ ధరించింది. ముఖ్యంగా పెళ్లికి , పండుగలకు ప్రత్యేకంగా దుస్తులు డిజైన్ చేయడంలో ప్రసిద్ధి చెందిన అంజనా తాజాగా ప్రగ్యా జైశ్వాల్ కోసం.. పింక్ కలర్ పట్టు వస్త్రంపై క్లిష్టమైన ఎంబ్రాయిడరీ, మిర్రర్ వర్క్ తో డిజైన్ చేసిన లెహంగాను రూపొందించింది. ఇది ధరించిన ప్రగ్యా జైశ్వాల్ తన అందాన్ని దుస్తులతో మరింత రెట్టింపు చేసుకుందని చెప్పవచ్చు. పింక్ కలర్ లెహంగా ఈమె మేనిఛాయను మరింత మెరిసేలా చేస్తూ.. చూపరులను కూడా ఆకట్టుకుంది. ప్రస్తుతం ప్రగ్యా జైశ్వాల్ ధరించిన ఈ అవుట్ ఫిట్ అభిమానులను మరింత అలరిస్తోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.





## ఆమె అలా అనడం వల్లే దెయ్యంగా నటించా!

అనుపమ పరమేశ్వరన్. అ..ఆ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన అమ్మడు తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కార్తికేయ2 తర్వాత మంచి మంచి సినిమాలను ఎంచుకుంటూ సక్సెస్ ను అందుకుంటున్న అనుపమ టిల్లూ స్వేర్ తో సూపర్ హిట్ ను ఖాతాలో వేసుకున్నారు. ఇంకా చెప్పాలంటే టిల్లూ స్వేర్ తర్వాత అనుపమ క్రేజ్ మరింత పెరిగింది. రీసెంట్ గా పరదా అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన అనుపమ ఆ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకుంటే అవన్నీ నిరాశనే మిగిలాయి. పరదా తర్వాత అనుపమ ఇప్పుడు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే కిష్కింధపురి. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా అనుపమ పరమేశ్వరన్ ఫీమేల్ లీడ్ గా వస్తోన్న సినిమా కిష్కింధపురి. కౌశిక్ పెగిల్లపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ కిష్కింధపురి సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ లో భాగంగా ట్రైలర్ ను రిలీజ్ చేస్తూ ఓ ఈవెంట్ ను ఏర్పాటు చేయగా ఆ ఈవెంట్ కు చిత్ర యూనిట్ మొత్తం హారజరయ్యారు. రీసెంట్ గా రిలీజైన ట్రైలర్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఈ సినిమాలో అనుపమ దెయ్యంగా కనిపించనుందని ట్రైలర్ చూశాక క్లారిటీ వచ్చింది. అయితే తాను దెయ్యం పాత్రలో నటించడానికి ఎందుకు ఒప్పుకుందో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో అనుపమ చెప్పారు. అనుపమను తన తల్లి రోజూ నిద్ర లేవగానే దెయ్యంలా ఉన్నావంటుందట, అందుకే ఘోస్ట్ కథ చెప్పగానే ఓకే చెప్పేశానని సరదాగా చెప్పారు అనుపమ. కౌశిక్ కథ చెప్తున్నప్పుడే కథపై తనకు చాలా ఇంట్రెస్ట్ కలిగిందని, హెల్త్ బాలేకపోయినా మన సినిమా కదా అని కిష్కింధపురిని ప్రమోట్ చేయడానికి ఓపిక చేసుకుని మరీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కు వచ్చినట్టు ఆమె తెలిపారు.

## అనుకున్న సన్నివేశాలు మిస్ అయ్యాం

### హరిహరవీరమల్లుపై దర్శకుడు క్రిష్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పాన్-ఇండియా సినిమాగా వచ్చిన హరి హర వీర మల్లు బాక్సాఫీస్ వద్ద అనుకున్నంతగా కలెక్షన్లను రాబట్టలేక పోయింది. కేవలం కలెక్షన్స్ పరంగా మాత్రమే కాకుండా కంటెంట్ కూడా ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం రీచ్ కాలేదని టాక్. ఈ సినిమాకు మొదట దర్శకుడిగా ఉన్న క్రిష్ జాగర్లమూడి సినిమా మధ్యలో తప్పుకోవడంతో, తర్వాత సినిమా దర్శక బాధ్యతలు జ్యోతి కృష్ణకి చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా ఘాటి సినిమా ప్రమోషన్స్ సందర్భంగా దర్శకుడు క్రిష్ హరి హర వీర మల్లులోని కొన్ని కీలక విషయాలను బయటపెట్టాడు. ఆయన చెప్పినదాని ప్రకారం.. తాను తెరకెక్కించిన ఎక్కువ సన్నివేశాలు ఢిల్లీ దర్బార్ నేపథ్యంలోనే జరుగుతాయి. అందుకోసం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రత్యేకంగా ఒక అద్భుతమైన సెట్ వేసి వాటిని తీశాం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఒక ఛాండెలియర్‌పై జరిగే ఫైట్ సీక్వెన్స్ లో అద్భుతంగా యాక్ట్ చేశారు. కానీ, ఈ ఎపిసోడ్ కథ ఢిల్లీకి వెళ్లిన తర్వాత వస్తుంది. ఇందుకు సంబంధించి దాదాపు 40 నిమిషాల ఫుటేజ్ సెకండ్ పార్ట్ కోసం ఉంచామని తెలిపారు.అలాగే పవన్ కళ్యాణ్ స్వయంగా ఫైట్స్‌లో పాల్గొని అద్భుతంగా పని చేశారన్నారు. ఆయన ఔరంగజేబ్ దర్బార్‌కి వెళ్లి సూటిగా సవాల్ చేస్తారని, మొఘల్ చక్రవర్తి కోసం ప్రత్యేకంగా చేసిన సింహాసనంపై కూర్చొని, అక్కడి నుండి కోహినూర్ వజ్రం దొంగిలించే సన్నివేశం ఉ ండటూ సినిమా విశేషాలను రివీల్ చేశారు. ఇలాంటి ఎన్నో మంచి సన్నివేశాల ఫుటేజ్ ఇంకా ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉందని ఆయన అన్నారు. నేను పవన్ కళ్యాణ్ పై నా ప్రేమను ఈ సినిమాతో చూపించాను అని క్రిష్ వెల్లడించారు.



## మళ్లీ నటించాలనే ఉంది

### గోవా బ్యూటీ ఇలియానా

గోవా బ్యూటీ- ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి... ఇవన్నీ నాకు చాలా ఇష్టం. నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు. అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు. తిరిగి వచ్చే ముందు మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుంది. ఏ పని చేసినా దానికి పూర్తిగా న్యాయం చేయాలనుకుంటాను అని ఆమె ఇలియానా తెలిపారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463